ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY

కడప

జిల్లా వార్తలు

5

మంగళవారం 25 నవంబరు 2025



పక్వానికి వచ్చిన కాయలనే కోయండి



అరటి రైతులు పక్వానికి వచ్చిన పండ్లనే కోయండి. రైతులు ఆందోళన పడవద్దు. మద్దతు ధరకే కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటికే మొదటి రకం క్వాలిటీ పంటకు రూ.7నుంచి 9 మధ్య పలుకుతోంది. పక్వానికి రాకున్నా పండ్లను అందరు రైతులు ఒకేసారి కోయవద్దు. ప్రతి రైతు నుంచి మంచి ధరతోనే పంట కొనుగోలు చేస్తాం. - కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

అర్జీదారుల సమస్యలను సత్వరం పరిష్కరించాలి

- కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీధర్

కడప కలెక్టరేట్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో అర్జీలు సమర్పించే బాధితుల సమస్యలను అధికారులు సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ని సభా భవనంలో ప్రజా సమస్యల పరిష్కార వేది క (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అర్జీదారులు పెద్ద సంఖ్య లో పాల్గొని తమ ఫిర్యాదులను కలెక్టర్, జేసీ అదితిసింగ్, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, అధికారులకు అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల సమస్యలను పారదర్శకంగా గడువులోగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుం డా, రీ ఓపెన్ కాకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలన్నారు. ఫిర్యాదుల పరి ష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సీకేదిన్నె మండలం ఊటుకూరుకు చెందిన షేక్ మౌలాలి తనకు పక్షవాతం వచ్చి ఏ పని చేయలేకున్నాను... పెన్షన్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. కాగా.. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఉదయం 10 గంటల నుంచి 11-30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. దీంతో చీకట్లోనే టార్చి లైట్స్, సెల్‌ఫోన్ లైట్ వెలుతురులో అర్జీలు స్వీకరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాదాపు గంటన్నర వరకు ఇదే పరిస్థితి నెలకొనడంతో అర్జీదారులు అసహనం వ్యక్తం చేశారు.

ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించాలి : ఎస్పీ



ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ నచికేత్

కడప క్రైం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమ వారం ఆయన జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజాఫి ర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి.. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 71 ఫిర్యాదులు పీజీఆర్ఎస్‌కు వచ్చాయి. వాటిని పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడారు. చట్టపరమైన పరి మితుల్లో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. పోలీసుశాఖ ద్వారా పరిష్కారమయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా తమ దృష్టికి తేవాలన్నారు. ప్రజల నుంచి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్టప రిధిలో పరిష్కరిస్తామని తెలిపారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

కడప మారుతీనగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పౌర్ణమి సందర్భాన్ని (డిసెంబర్ 4) పురష్కరించుకుని తమిళనాడు రాష్ట్రం తిరువణ్ణామలై అరుణాచల గిరిప్రదర్శనకు వచ్చే డిసెంబరు 3వ తేదీ కడప రీజియన్ పరిధిలోని వివిధ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ కడప రీజనల్ మేనేజర్ పొలిమేర గోపాల్‌రెడ్డి వెల్లడించారు. కడప డిపోతో పాటు బద్వేలు, మైదుకూరు, ప్రొద్దుటూరు, పులివెందుల, జమ్మలమడుగు డిపోల నుంచి బస్సులు బయలుదేరతాయన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే శబరిమలకు వెళ్లే అయ్యప్పస్వాముల కోసం అద్దె ప్రాతిపదికన ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని, బుకింగ్ చేసుకోవాలని కోరారు.

అరటి రైతుపై ప్రభుత్వం ఫోకస్

- మద్దతు ధరతో కొనుగోలుకు రంగం సిద్ధం
- డిసెంబరు 15 నుంచి నార్త్ నుంచి వ్యాపారులు రాక
- కలెక్టరు చెరుకూరి శ్రీధర్ ప్రత్యేక చొరవ
- వ్యాపారులతో కాన్ఫరెన్స్
- పక్వానికి వచ్చిన కాయలనే కోయండి - కలెక్టర్



(కడప - ఆంధ్రజ్యోతి): కడప.. ఇప్పుడు పండ్లతోటల ఖిల్లా.. అరటి, సపోటా, మామిడి, జామ, డ్రాగన్ ఫ్రూట్, బత్తాయి ఇలా పలు హార్టికల్చర్ పండ్లతోటలకు హబ్‌గా మారు తోంది. అయితే మార్కెట్ ధరలకు అనుగుణంగా కటింగ్ చేయకపోవడం, ముందస్తు పంట కారణంగా పంటచేతికి వచ్చినప్పుడు ధరలో వ్యత్యాసం ఉంటోంది. ప్రస్తుతం జిల్లాలో అరటి పరిస్థితి కూడా ఇలాగే ఉంది. అరటి సీజన్ డిసెంబరు 15 నుంచి మొదలవుతుంది. మన దగ్గర పండే పంట అంతా ఎక్కువ శాతం నార్త్ అంటే ఢిల్లీ, పంజాబ్ తదితర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంది. డిసెంబరు వచ్చిందంటే చాలు నార్త్ కు చెందిన పలు కంపెనీలకు చెందిన వ్యాపారులు కడప, పులివెందుల, మైదుకూరు, కాశినాయన మరికొన్ని చోట్ల వాలిపోయి అరటి పండ్లు కొనుగోలు చేసేందుకు ఎగబడు తుంటారు.

జిల్లాలో ఈక్రాప్ మేరకు 13,820 హెక్టార్లలో అరటి సాగైంది. అత్యధికంగా లింగాలలో 5350 హెక్టార్లు, పులివెందులలో 1660, వేముల 1287, సింహాద్రిపురం 1256, కాశినాయన 1237, మైదుకూరు 849, కొండాపురం 718, ఒంటిమిట్ట 171, తొండూరు, సీకేదిన్నెలో 169, పెండ్లిమర్రిలో 153, బి.మఠంలో 140, వీఎన్‌పల్లె 114, ముద్దనూరులో 83 హెక్టార్లలో సాగైంది. ఖాజీపేట, సిద్దవటం, దువ్వూరు, పోరుమామిళ్ల, కలసపాడు, ఎర్రగుంట్ల, అట్లూరు, గోపవరం, చాపాడు, వల్లూరు తదితరాల్లో 30 ఎకరాల్లో సాగులో ఉంది.

అరటి ధరపై వైసీపీ దుష్ప్రచారం

జిల్లాలో సాగులో ఉన్న అరటిలో ప్రధానంగా మాజీ సీఎం జగన్ సొంత నియో జకవర్గం పులివెందులలో సాగులో ఉంది. ఆ తరువాత ఇటీవల కాలంలో కాశినాయన మండలంలో సాగవుతోంది. ప్రతి యేటా అరటి సీజన్ డిసెంబరు 15 నుంచి మొదలవుతుంది. మన వద్ద పండే పంట అంతా నార్త్ ఇండియా ఢిల్లీ, పంజాబ్, ఇతర ప్రాంతాలకు ట్రాన్స్‌పోర్టు అవుతుంది. దీంతో అక్కడి వ్యాపారులంతా ఎక్కువ సాగు ఉన్న పులివెందులలోనే మకాం వేస్తారు. ఇంకా సీజన్ స్టార్ట్ అయ్యేందుకు 20 రోజులు సమయం ఉంది. అయితే కొందరు రైతులు ముందస్తుగా అరటిని సాగు చేశారు. దీంతో డిమాండ్ లేని సమయంలో దిగుబడి వస్తోంది. అలాగే ప్రస్తుతం థర్డ్ క్వాలిటీ పంట కోస్తున్నారు. వాస్తవంగా మొదటి రకం, రెండో రకం అరటికే ధర ఉంటుంది. ఈ రకాలు నార్త్ ఇండియాకు ఎగు మతి అవుతుంటాయి. మూడోరకం క్వాలిటీ స్థానికంగా ఉండే తోపుడుబండ్లకు వస్తుంటాయి. వీటి ధర కూడా తక్కువగా ఉంటుంది. అయితే దీనిపై వైసీపీ ధరలు లేవంటూ ప్రచారానికి తెర లేపుతోంది. మాజీ సీఎం జగన్ రెండురోజుల పులివెందుల పర్యటనకు వస్తున్నారు. అరటి రైతులను కూడా పరామర్శించేలా పక్కాగా పొలిటికల్ మైలేజ్ కోసం షెడ్యూలు ఫిక్స్ చేశారు. అయితే ఇదంతా పొలిటికల్ మైలేజీగా పరిస్థితి అర్థమవుతోంది.

> నా పేరు బాలిరెడ్డి, నాది లింగాల మండలం మురారి చింతల. నేను మూడు ఎకరాల్లో అరటి సాగు చేశాను. 18 టన్నుల దిగుమతి వచ్చింది. 9 రూపాయలతో అమ్మడం జరిగింది.

> నా పేరు జింకల హరిప్రసాద్, పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె. ఎస్‌కే కంపెనీకి టన్ను రూ.8500తో విక్రయించాను.



ఇప్పుడు ధర ఇలా....

మొదటి రకం క్వాలిటీ ఉన్న అరటి పండ్లు కేజీ రూ.8 నుంచి 10 మధ్య కొనుగోలు చేస్తు న్నారు. రెండో రకం పండ్లను రూ.6 నుంచి 4 మధ్య పలుకుతుంది. మూడో రకం పంట పూర్తయిన తరువాత రైతులు సాధారణంగా తోటలో వదలేస్తుంటారు. కొందరు వాటిని ఏరుకోవడం, లేక తీసుకుని అమ్ముతుంటారు. వీటిని తోపుడుబండ్లకు వేస్తారు. వీటిని కిలో రూ.2.50 నుంచి రూ.3కు కొనుగోలు చేస్తారు. ఈ రకం కొనుగోలు కేవలం 5శాతం మాత్రమే ఉంటుంది.

కలెక్టరు ప్రత్యేక దృష్టి

వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చేందుకు సీఎం చంద్రబాబు సూచనల మేరకు కలెక్టరు చెరకూరి శ్రీధర్ అరటి రైతులపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. డిసెంబరు 15 నుంచి సీజను ప్రారంభం కానుంది. కలెక్టరు శ్రీధర్ నార్త్‌కు చెందిన బనానా మార్కెట్ కంపెనీ ప్రతినిధులతో ప్రత్యేకంగా కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ఉన్న అరటి సాగు క్వాలిటీ, ఎన్ని టన్నులు దిగుమతి అవుతుంది, ధర తదితర విషయాలపై ఫోకస్ పెట్టారు. నార్త్ వ్యాపారులు కడపకు వచ్చేలా ఈ నెల 15 నుంచి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

బంగారు వ్యాపారి కిడ్నాప్...


సీఐ తిమ్మారెడ్డిపై వేటు !

- కడప వీఆర్‌కు పంపిన పోలీసు ఉన్నతాధికారులు

ప్రొద్దుటూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరులో ప్రముఖ బంగారు వ్యాపారి తనికంటి జ్యువెలర్స్ అధినేత తనికంటి శ్రీనివాస్, అతని సోదరుడు వెంకటస్వామిలను కిడ్నాప్ చేసిన వ్యవహారంలో ఒన్‌టౌన్ సీఐ తిమ్మారెడ్డిపై పోలీసు ఉన్నతాధికారులు వేటు వేశారు. సోమవారం సాయంత్రం ఆయనను కడప వీఆర్‌లో రిపోర్టు చేసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులు ఆదేశించారు. వివరాలిలా...

ప్రొద్దుటూరు పట్టణ శివాలయం సర్కిల్లో స్కూటర్‌పై భార్యతో కలిసి వెళుతు న్న బంగారు వ్యాపారి తనికంటి శ్రీనివాస్‌ను నవంబరు 21 రాత్రి సీఐ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో ఇద్దరు ఎస్ఐలు, కొందరు కానిస్టేబుళ్లు (మఫ్టీలో) వాహనంలో అడ్డగించి కిడ్నాప్ చేశారు. అలాగే తాడిపత్రిలో నివాసం ఉండే తనికంటి శ్రీనివాస్ సోదరుడు వెంకటస్వామిని సీఐ తిమ్మారెడ్డి స్వయంగా మఫ్టీలో అదుపులోకి తీసుకొని ప్రైవేటు వాహనంలో ప్రొద్దుటూరుకు తీసుకొచ్చారు. రాజుపాళెం మండలం వెల్లాల వద్ద వైసీపీ మాజీ నాయకుడు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి గెస్ట్ హౌస్‌లో అన్నాతమ్ముళ్లను అక్ర మంగా నిర్బంధించారు. హైదరాబాదుకు చెందిన హేమంత్‌శర్మ అనే బంగారు వ్యాపారి నవంబరు 20వ తేదీ త్రీటౌన్‌పోలీసు స్టేషన్‌లో తనికంటి శ్రీనివాస్, అతని సోదరుడు వెంకటస్వామిలు 2018లో 10 కేజీల బంగారు నగలు తీసుకొని డబ్బులు చెల్లించలేదని కేసు పెట్టారు. డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి తేగా 2021 నవంబరులో డబ్బులు ఇస్తామని చెప్పి ప్రొద్దుటూరుకు రప్పించి కారులో తీసుకెళ్లి దాడిచేసి కొట్టడంతో పాటు బెదిరించారని కేసు పెట్టారు. హేమంత్‌శర్మ కేసు పెట్టిన మరుసటి రోజే నిందితులను చట్టప్ర కారం అరెస్టు చేసి కోర్టుకు పెట్టకుండా సీఐ తిమ్మారెడ్డి, ఇద్దరు ఎస్ఐలు, మరికొందరు కానిస్టేబుళ్ల కలిసి ఒక ఉన్నత పోలీసు అధికారి ఆదేశాలతో శ్రీనివాస్, వెంకటస్వామిలను కిడ్నాప్ చేసి అక్రమంగా నిర్బంధించారు. హేమంత్‌శర్మతో పాటు మరికొందరి అప్పులు చెల్లించాలని.. లేదంటే మిమ్మల్ని గండికోటకు తీసుకెళ్లి ఎన్‌కౌంటర్ చేస్తామని బెదిరిం చినట్లు బాధితులు తెలిపారు. దీంతో తన వద్ద డబ్బులు లేవని, ఆస్థి పత్రా లు ఉన్నాయంటే.. అవి స్వాధీనం చేయాలని చెప్పి నేరుగా తనికంటి శ్రీనివా స్ ఇంటికి వెళ్లి సీఐ తిమ్మారెడ్డి, త్రీటౌన్ సీఐ వేణుగోపాల్ రెడ్డి, వసంత్ అనే మరో పోలీసు అధికారి కలిసి రూ.8కోట్ల విలువైన ఆస్తిపత్రాలు తీసు కెళ్లారు. అలాగే తనికంటి జ్యువెలర్స్ షాపు తాళా లు బహిరంగంగా తీసు కెళ్ళారు. సోమవారం నీ ఆస్తులను అప్పుల వాళ్లకు రిజిస్ట్రేషన్ చేయాలని తనికంటి శ్రీనివాస్‌కు చెప్పారు. ఈ కిడ్నాప్‌తో పాటు ఆస్తిపత్రాలు బహిరం గంగా తీసుకెళ్లడం సీసీ పుటేజ్‌లలో రికార్డు అయ్యాయి. పోలీసులు సాగిం చిన ఈ సెటిల్‌మెంట్ దందాపై ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి బాధితులతో కలి సి సీసీపుటేజ్ ఫొటోలతో ప్రెస్‌మీట్ పెట్టి పోలీసుల చర్యలను ఖండిస్తూ వారిపై చర్యలు తీసుకోమని డిమాండ్ చేశారు. ఆమేరకు సీఎం చంద్ర బాబుకు కూడా ప్రొద్దుటూరు పోలీసుల సివిల్ సెటిల్‌మెంట్ దందాపై ఫిర్యా దు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈక్రమంలో సోమవారం సాయంత్ర ఈ సివి ల్ పంచాయితీ సెటిల్‌మెంట్ వ్యవహారంలో కీలకంగా వ్యవహ రించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వన్‌టౌన్ సీఐ తిమ్మారెడ్డిపై డిపార్ట్‌మెంట్ ఎంక్వైరీ చేయడంతో పాటు కడప వీఆర్‌లో రిపోర్టు చేసుకోమని ఆదేశాలు అందాయి.

మంచు దుప్పటి



ఉదయం 7.30 గంటల సమయంలో కురుస్తున్న మంచు (బైపాస్‌లో)

కడప నగరాన్ని పొగమంచు కప్పేసింది. జిల్లాలో గత మూడు రోజులుగా ఓ మోస్తరు వర్షం కురుస్తోంది. సోమవారం ఉదయం వర్షం కాస్త తెరిపి ఇచ్చింది. అయితే ఆకాశం మాత్రం మేఘావృతమై.. దట్టమైన పొగ మంచు అలుముకుంది. ఈ దృశ్యాలు ప్రకృతి ప్రేమికులకు కనువిందు చేశాయి. మంచు తెరల మధ్య దాగి ఉన్న సూరీడు ఉదయం 9 గంటల సమయంలో బయటకు రావడంతో ఒక్కసారిగా వెలుతురు కనిపించింది. **స్టాఫ్‌ఫొటోగ్రాఫర్, కడప**





యువకుల మృతదేహాలు లభ్యం



నరేశ్, రోహిత్ మృతదేహాలు

చెన్నూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాటర్‌గండి వద్ద రీల్ చేసేం దుకు వెళ్లి మడుగులో పడి నరేశ్, రోహిత్ బాబు అనే యువకులు గల్లంతైన విషయం తెలిసిందే. వీరి మృతదేహాలు సోమవారం లభ్యమయ్యాయి. అదే ప్రాంతంలో కొద్ది దూరంలో కింది వైపు సోమవారం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా ఇద్దరి మృతదే హాలు బయటపడ్డాయి. నరేశ్ తండ్రి నాగేశ్వర్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. శవపరీక్ష అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాలు అప్పగించినట్లు సీఐ క్రిష్ణారెడ్డి తెలిపారు.

వైద్యులు కావలెను...

- బద్వేలు, పోరుమామిళ్ల ఆసుత్రులలో వేధిస్తున్న వైద్యుల కొరత
- 50 పడకల ఆసుపత్రులు
- సగం మంది కూడా లేని డాక్టర్లు
- రోగులకు తప్పని ఇక్కట్లు
- ఏళ్ల తరబడి ఇదే దుస్థితి



రోగులతో కిటకిటలాడుతున్న బద్వేలు ప్రభుత్వాసుపత్రి



పోరుమామిళ్ల ప్రభుత్వాసుపత్రి

బద్వేలు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పేదోడికి వైద్యం ప్రశ్నార్థకంగా మారింది. పేదలకు వైద్య సేవలు అందించాల్సిన ఆసుప్రతులలో డాక్టర్ల కొరత పీడిస్తోంది. దీంతో వారు ప్రైవేటు ఆసుప్రతులను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే...

బద్వేలు, పోరుమామిళ్లలో పేదలకు వైద్య సేవలు అందించేందుకు 50 పడకల ఆసుపత్రులు నిర్మించారు. ఈ ఆసుపత్రులకు ప్రతిరోజూ వందల సంఖ్యలో రోగులు వస్తుంటారు. బద్వేలు పెద్దాసుపత్రిలో 250 నుంచి 300 మంది వరకు, పోరుమామిళ్ల ఆసుపత్రికి 150 మందికి పైగా ఔట్ పేషంట్లు వస్తుంటారు. ఇక సాధారణ జబ్బులు, వాతావరణ పరిస్థితుల కారణంగా వచ్చే జబ్బులతో రోగుల సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. అయితే అందుకు తగ్గట్లు వైద్యం అందించాల్సిన డాక్టర్లలో సగం మంది కూడా లేరు. బద్వేలు ప్రభుత్వాసుపత్రిలో 12 మంది డాక్టర్లు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 6 మంది మాత్రమే ఉన్నారు. డిప్యూటీ సివిల్ సర్జన్, జనరల్ మెడిసిన్, డిప్యూటీ సివిల్ సర్జన్, పీడియాట్రిక్ సర్జన్, గైనకాలజిస్టు, సివిల్ అసిస్టెంటు సర్జన్ల కొరత ఉంది. సగం మంది డాక్టర్లే ఉండడంతో వారిపై పనిభారం కూడా పడుతోంది. ఇక ఉన్న డాక్టర్లలో ఒకరిద్దరు తమ అవసరాల కోసమో సెలవు పెడితే ఆరోజు రోగుల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంటుంది.

పోరుమామిళ్ల ప్రభుత్వాసుపత్రికి రోజూ దాదాపు 150 మంది వరకు రోగులు వస్తుంటారు. ఈ ఆసుపత్రిలో వైద్యుల కొరత వేధిస్తోంది. ఇక్కడ 12 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా 7 మంది మాత్రమే ఉన్నారు. దీంతో ప్రతి నిత్యం వైద్యులపై పనిభారం పడుతోంది. దీంతో వారు వచ్చిన రోగులకు వైద్య సేవలు అందించడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల తరబడి వైద్య సిబ్బంది కొరత ఉన్నా పట్టించుకునేవారే లేరనే రోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పం దించి బద్వేలు, పోరుమామిళ్ల ఆసుపత్రులకు వైద్యులను నియమించి పేదలకు వైద్యం అందేలా చూడాల్సిన అవసరం ఉంది.

ప్రతిపాదనలు పంపాం..



బద్వేలు ప్రభుత్వాసుపత్రి

బద్వేలు ప్రభుత్వాసుపత్రిలో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమే. దీనిపై అధికా రులకు ప్రతిపాదనలు పంపాం. ఉన్న సిబ్బందితోనే ఆసుపత్రికి వచ్చేవారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వైద్యసేవలందిస్తున్నాం. త్వరితగతిన సిబ్బందిని నియమిస్తే రోగులకు మెరుగైన సేవలు అందించవచ్చు. - సుబ్బారెడ్డి, సూపరింటెండెంట్, బద్వేలు ప్రభుత్వాసుపత్రి

డయల్‌యువర్ ఏపీఎస్పీడీసీఎల్

సీఎండీకి 65 వినతులు

- వైఎస్ఆర్ కడప జిల్లా నుంచి ఐదు సమస్యలు
- ఏపీఎస్పీడీసీఎల్ సీఎండి శివశంకర్ లోతేటి



డయల్‌యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ కార్యక్రమంలో శివశంకర్ లోతేటి

కడప, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం సోమవారం డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ కార్యక్రమానికి 65 వినతులు అందినట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరు శివశంకర్ లోతేటి తెలిపారు. తిరుపతిలోని సంస్థ కార్పొరేట్ కార్యాల యంలో సోమవారం డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ కార్యక్రమం జరిగింది. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నె ల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల వినియోగదారులు విద్యుత్ సమస్యలను సీఎండీ దృష్టికి తెచ్చారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, విద్యుత్ లైను మార్పు, కాలిపోయిన/చోరీకి గురైన ట్రాన్స్‌ఫార్మర్ల మార్పు, లో ఓల్టేజీ సమస్య, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు, విద్యుత్ సరఫరాలో అంత రాయాలు తదితర సమస్యలు వీటిలో ఉన్నాయి. ఈ కార్యక్రమం ద్వారా 65 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలు తెలిపారని, వాటిలో కర్నూలు సర్కిల్ నుంచి 17, తిరుపతి 12, నెల్లూరు 9, అనంతపురం 7, కడప నుంచి 5, అన్నమయ్య నుంచి 5, నంద్యాల 5, చిత్తూరు నుంచి 3, సత్యసాయి సర్కిల్ నుంచి 2 వినతులు ఉన్నాయని తెలిపారు. వీలైనంత త్వరగా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఇవే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్‌ఫ్రీ నెం.1912 లేదా 18004251555333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నెంబరు 913333 1912 కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావ చ్చని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టరు పి.అయుబ్‌ఖాన్, డైరెక్టరు కె.గురవ య్య, డైరెక్టరు/ఫైనాన్స్ కె.రామమో హ న్‌రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు హెచ్ జానకిరామ్, రమణాదేవి, ఎన్.శోభా వలెంటీ నా, కె.ఆదిశేషయ్య, ఎం.మురళీకుమార్, ఉమాపతి, సురేంద్రనాయుడు, జనరల్ మేనేజర్లు క్రిష్ణారెడ్డి, రామచంద్రరావు, చక్రపాణి, సురేంద్రరావు, భాస్కర్‌రెడ్డి, విజయన్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో చెరువుల్లో జలకళ



● ఆకట్టుకుంటున్న ప్రకృతి అందాలు

రైల్వేకోడూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది పలు దఫాలుగా కురిసిన వర్షాలకు చెరువులు నిండాయి. కొన్ని చెరువులు నిండుకుండలా ఉన్నాయి. మరికొన్ని చెరువులు అలుగులు పారుతున్నాయి. నియోజకవర్గంలోని మొత్తం 52 చెరువులు జలకళ సంతరించుకున్నాయి.


చెరువుల్లో నీరు చేరడంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. రైతులు చెరువుల కింద వరి నాట్లు వేసుకోవడానికి సమాయత్వం అవుతున్నారు. రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలి, పెనగలూరు, పుల్లంపేట మండలాల్లో ఉన్న చెరువు కింద ఆయకట్టు 8 వేల హెక్టార్లలో వరి పైరు వేసుకోవడానికి రైతులు పనులు ప్రారంభిస్తున్నారు.

బీపీటీ, సన్నాలు, షుగర్ లెస్, నెల్లూరు తదితర వరి విత్తనాలను ఇప్పటికే ఇంటికి చేర్చుకున్నారు. చెరువుల కింద ఉన్న పొలాలను దుక్కులు దున్ని తర్వాత వరి నార్లు పోయనున్నారు. కాల పరిమితిని బట్టి నాట్లు వేసుకోవాల్సి వస్తుందని రైతులు తెలిపారు. మరిన్ని వర్షాలు కురిస్తే నియోజకవర్గంలోని అన్ని చెరువుల అలుగులు పారుతాయని రైతులు చెబుతున్నారు. చెరువుల్లో ఉన్న నీటిని కాపాడుకునే ప్రయత్నం రైతులు చేస్తున్నారు.


నీటితో కళకళలాడుతున్న మంగంపేట చెరువు


శెట్టిగుంట చెరువు

ఆకట్టుకుంటున్న ప్రకృతి అందాలు


కనువిందు చేస్తున్న వెలుగొండ అడవుల్లోని జలపాతం

ఇటీవల కురిసిన వర్షాలతో రైల్వేకోడూరు ప్రాంతంలో ప్రకృతి అందాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. చిట్వేలి మండలంలో పెద్ద చెరువు అయిన ఎల్లమరాజుచెరువు కొండల మధ్య ఉంది. అక్కడ ప్రకృతి సోయగం పర్యాటకులను ఆకట్టుకుంటోంది. పారుతున్న అలుగు దృశ్యం చూపురులకు మరింత ఆనందాన్ని కల్గిస్తోంది. వెలుగొండ అడవుల నుంచి వచ్చిన వరద నీరు చెరువులోకి చేరింది. దీంతో చెరువు మొత్తం నిండి అలుగు పారుతోంది. అయ్యప్పస్వామి భక్తులు స్నానమాచరించడానికి వీలుగా మారింది. అలాగే వై.కోట గుండాలకోన, చిట్వేలి మండలం లోని పెద్దూరుకు సుమారు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్కటేశ్వరుడి గుండాల కోన వద్ద జలపాతాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. కొండకోనల్లో జలపాతాలు పర్యాటకులను కనువింద చేస్తున్నాయి.

సమస్యల పరిష్కారంలో

అలసత్వం వద్దు : అదనపు ఎస్పీ


బాధితుల సమస్యలు తెలుసుకుంటున్న ఏఎస్పీ వెంకటాద్రి

రాయచోటిటౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీసు అధికారులు ఏమాత్రం అలసత్వం వహించరాదని, చట్ట పరిధిలో బాధితులకు సత్వర న్యాయం అందించాలని అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి స్పష్టం చేశారు. ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు ఇచ్చిన అర్జీలపై తక్షణమే విచారణ జరిపి న్యాయం అందించాలని సంబంధిత అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. ప్రధానంగా దివ్యాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అంతేగాక సమస్యలను తెలియజేసేందుకు జిల్లా కేంద్రానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను దగ్గరలోని పోలీసుస్టేషన్లు, సర్కిల్, సబ్ డివిజన్ కార్యాలయాల్లో కూడా ఇవ్వవచ్చునని, వాటిని కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

సర్వే చేసేందుకు డబ్బు అడుగుతున్నారు

పీజీఆర్ఎస్‌లో సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు


పీజీఆర్ఎస్‌లో సబ్‌కలెక్టర్ కళ్యాణికి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

మదనపల్లె టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): భూసర్వే అంటేనే సర్వే అధికారులకు కాసులు కురిపిస్తున్నాయి. డబ్బు లేనిదే సర్వే చేయమంటూ అధికారులు తెగేసి చెబుతున్నారు. మదనపల్లె సబ్‌కలెక్టర్‌కు బాధితుల ఫిర్యాదులే ఇందుకు తార్కాణం. సోమవారం సబ్‌కలెక్టరేట్‌లో సబ్‌కలెక్టర్ కళ్యాణి ఆధ్వర్యంలో పీజీఆర్ఎస్ నిర్వహించారు. కలికిరికి చెందిన టి.బావాజీకి ఆరెకరాల భూమి ఉండగా అందులో ఐదెకరాలు అగ్రికల్చర్ కాలేజికి భూసేకరణ కింద తీసుకున్నారు. మిగిలిన ఎకరా భూమిని చూపివ్వాలని ఏళ్ల తరబడి తిరుగుతున్నా అధికారులు కనికరించలేదు. ప్రస్తుతం బావాజీకి మిగిలిన ఎకరా భూమి సర్వే చేయించి చూపించడానికి కలికిరి సర్వేయర్ రెడ్డెప్ప రూ.20 వేలు లంచం అడుగుతున్నాడని బాధితుడు బావాజీ సబ్ కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలని బావాజీ ఫిర్యాదులో పేర్కొన్నాడు. కురబలకోట మండలం అంగళ్లు వద్ద సర్వే నెంబర్-223లో 0.93 ఎకరాలు స్థలం ఉందని, అంగళ్లులోని చెత్త, వ్యర్థపదార్థాలను తన భూమిలో డంప్ చేస్తున్నారని, అంతేకాకుండా తన భూమిలోకి మురికినీటి కాల్వను వదిలేశారని బాధితుడు వెంకటరమణరాజు సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. బి.కొత్తకోట బస్టాండులో నగర పంచాయతీ స్థలాన్ని ఆక్రమించుకుని, ట్రాఫిక్‌కు ఇబ్బందులు గురి చేస్తున్నారని దీనివలన ప్రజలు అవస్థలు పడుతున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. వీటితో పాటు పాసుపుస్తకాలు, ఫ్రీహోల్డ్ సమస్యలు, సర్వే సమస్యలపై పలువురు సబ్‌కలెక్టర్‌కు అర్జీలు అందజేశారు.

సుండుపల్లెలో పట్టపగలే చోరీ

రూ.80 వేలు, బంగారం, వెండి పట్టీలు చోరీ


బీరువా పగలగొట్టిన దృశ్యం

సుండుపల్లె, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పట్టపగలు ఇంటి తాళాలు పగలగొట్టి నగదు, బంగారం అపహరించినట్లు బాధితుడు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక రెడ్డివారిపల్లె సచివాలయం ఎదురుగా నివాసముంటున్న సురేశ్ ఆదివారం మేళానికి వెళ్లగా, కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసుకుని బయటకు వెళ్లారు. వారు తిరిగి వచ్చే సరికి తలుపులకు వేసిన తాళాలతోపాటు, బీరువాను సైతం పగులగొట్టి నగలు నగదు అపహరించుకు వెళ్లారు. ఈ ఘటనలో రూ.80 వేలు నగదు, రెండున్నర తులాల బంగారం, మూడు జతల వెండి పట్టీలు అపహరణకు గురయ్యాయని సురేశ్ చేసిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పనులు నాణ్యతగా చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

రాయచోటి(నేతాజీ సర్కిల్), నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అభివృద్ధి పథకాలు, పనులను త్వరితగతిన, నాణ్యతతో చేయాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మదనపల్లె, రాజంపేట సబ్ కలెక్టర్లు, రాయచోటి ఆర్డీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు, ఈవోపీఆర్డీలు, డ్వామా, నీటి పారుదల శాఖాధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకానికి సంబంధించి సర్వే పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ అర్జీలను పరిష్కరించే విషయంలో కేవీపల్లి 4, బి.కొత్తకోట 3 ఆడిట్ ప్రాసెసింగ్ సరైన సమాధానాలు లేవని పాయింట్ అవుట్ అయ్యాయని, దానిని పరిశీలించాలని తెలిపారు. సర్వే ఫేస్-2 పనుల్లో జాయింట్ ఎల్‌పీఎం సమస్యలు తలెత్తకుండా నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో సీపీవో, జిల్లా వ్యవసాయ, హార్టికల్చర్, సిరికల్చర్, డ్వామా, జీఎస్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శివ..శివా.. దారిలా.. నీ దర్శనమెలా...

● నిత్యపూజస్వామి దర్శనం కోసం నీటిలో నడక


నిత్యపూజస్వామికోనకు నీటిలో నడిచి వెళుతున్న భక్తులు

సిద్దవటం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షం కారణంగా కొండ ప్రాంతాల నుంచి వర్షపునీరు భారీగా రావడంతో వంకలు సాగుతున్నాయి. మండలంలోని వంతాటిపల్లె గ్రామం లంకమల్ల అభయారణ్యంలో వెలసిన నిత్యపూజేశ్వరకోనకు వెళ్లే ప్రధాన రహదారి పంచలింగాల గుడి సమీప ప్రాంతంలోని మూతికోన రాయికోన వద్ద వంకలు రావడంతో రహదారి కోతకు గురై వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.

సోమవారం జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీగా నిత్యపూజేశ్వరకోనకు తరలివెళ్లారు. పంచలింగాల గుడి వంకలో ప్రవహిస్తున్న నీటిలో నుంచే భక్తులు తమ మొక్కులు తీర్చుకోవడానికి నిత్యపూజకోన తరలివెళ్లారు. ఈ విషయమై ఇన్‌చార్జి ఎండోమెంట్ ఈవో శ్రీధర్‌ను వివరణ కోరగా వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారి మరమ్మతులు చేయించామని, మూతికోనరాయి సమీపాన దెబ్బతిన్న రహదారిని పరిశీలించి భక్తుల వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా యుద్ధ ప్రాథమిక దశగా పనులు చేపడతామని, వచ్చే మహాశివరాత్రి నాటికి మెరుగైన వసతులు కల్పిస్తామని తెలిపారు.

నేలమల్లేశ్వరస్వామి ఆలయ భూముల వేలం

నిమ్మనపల్లి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తవళం పంచాయతీలోని నేలమల్లేశ్వరస్వామి ఆలయ భూములను వేలం వేయనున్నట్లు ఈవో మంజుల తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ నేలమల్లేశ్వస్వామి ఆలయానికి భక్తులు విరాళంగా ఇచ్చిన దాదాపు 15 సర్వే నెంబర్లలోని గల భూమిని మూడేళ్ల సర్వే నెంబరు-578, 600ఎ, 600బి, 581లో గల 11 ఎకరాల్లో గల మామిడి తోటలను ఏడాది కాలం లీజుకు ఇచ్చేందుకు దేవదాయశాఖ నిర్ణయించినట్లు తెలిపారు. ఈనెల 27 తేదీ తవళం గ్రామంలో వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు ఆసక్తి గల ప్రజలు రూ.వెయ్యి రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని ఆమె తెలిపారు.

జనార్దన్‌రావు చెప్పాడు...మేం చేశాం

● నకిలీ మద్యం కేసులో కస్టడీకి ఆరుగురు నిందితులు ● మూడు రోజుల పాటు విచారణ...నేడు సిట్ అధికారుల రాక


వైద్య పరీక్షల అనంతరం నిందితులను ఎక్సైజ్ కార్యాలయానికి తీసుకెళ్తున్న దృశ్యం

మదనపల్లె/ములకలచెరువు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రధాన నిందితుడు మద్దేపల్లి జనార్దన్‌రావు చెప్పాడు...మేం అమలు చేశాం... ఎక్కువ డబ్బులకు ఆశపడి నకిలీ మద్యం తయారీలో కీలకంగా వ్యవహరించాం...ఎవరికీ అనుమానం రాకుండా నకిలీ మద్యం ఫార్ములా అమలు చేశామని ములకలచెరువు నకిలీ మద్యం తయారీ కేసులో కీలక నిందితులైన కట్టా రాజు, బాలాజీ తెలిపారు. రాష్ట్రంలోనే సంచలనంగా మారిన నకిలీ మద్యం తయారీ కేసుకు సంబంధించి ఆరుగురు నిందితులను సోమవారం ఎక్సైజ్ పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. నకిలీ మద్యం కేసులో నిందితులైన ఇబ్రహీంపట్నంకు చెందిన కట్టా రాజు (ఏ2), కృష్ణా జిల్లా గంగవరం మండలానికి చెందిన కొడాలి శ్రీనివాసరావు (ఏ12), బెంగళూరుకు చెందిన బాలాజీ (ఏ15), అతడి కుమారుడు సుదర్శన్ (ఏ20), జయచంద్రారెడ్డి ఎస్కార్ట్ వాహన డ్రైవర్ అష్రఫ్ (ఏ21), పెద్దతిప్పసముద్రం మండలానికి చెందిన చైతన్యబాబు (ఏ22)లను మూడు రోజుల పాటు కస్టడీకి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో మదనపల్లె సబ్‌జైలులో ఉన్న ఆరుగురు నిందితులను ఉదయం ఎక్సైజ్ పోలీసులు కస్టడీకి తీసుకుని మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మదనపల్లె ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. వీరిని కడప ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి విచారించారు. ఒక్కొక్కరిని వేర్వేరుగా విచారించి కీలక విషయాలు రాబట్టినట్లు తెలుస్తోంది. కేసులో కీలక నిందితులైన కట్టా రాజు, బాలాజీలను కోర్టు కస్టడీకి ఇవ్వడంతో వీరిని విచారించేందుకు మంగళవారం సిట్ అధికారులు మదనపల్లెకు రానున్నట్లు తెలుస్తోంది. నకిలీ మద్యం కేసుకు సంబంధించి ఎక్సైజ్ పోలీసులు 25 మందిపై కేసు నమోదు చేయగా ఇప్పటి వరకు 21 మందిని అరెస్టు చేశారు.


నకిరికంటి రవి

తంబళ్లపల్లె కోర్టుకు నకిరికంటి రవి

ములకలచెరువు నకిలీ మద్యం కేసుకు సంబంధించి నిందితుడిగా ఉన్న హైదరాబాదుకు చెందిన నకిరికంటి రవిని సోమవారం పీటీ వారెంట్‌పై తంబళ్లపల్లె కోర్టులో హాజరుపరిచారు. ములకలచెరువు నకిలీ మద్యం తయారీ కేసుతో పాటు ఇబ్రహీంపట్నం కేసులో ఉన్న నకిరికంటి రవిని విజయవాడ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం నెల్లూరులోని కేంద్ర కారాగారంలో ఉన్న రవిపై తంబళ్లపల్లె కోర్టులో పీటీ వారెంట్ దాఖలు చేశారు. దీనికి కోర్టు అనుమతి ఇవ్వడంతో ఎక్సైజ్ పోలీసులు తంబళ్లపల్లె కోర్టులో హాజరుపరచడంతో జడ్జి ఉమర్‌ఫరూక్ వచ్చే నెల 9వ తేదీ వరకు రిమాండ్‌కు ఆదేశించారు. దీంతో రవిని మదనపల్లె సబ్‌జైలుకు తరలించారు. కాగా నకిరికంటి రవి హైదరాబాదు నుంచి ములకలచెరువుకు నకిలీ మద్యం బాటిళ్లకు సంబంధించి మూతలు సరఫరా చేశాడు.

జాతీయ కబడ్డీ పోటీలకు దీపిక ఎంపిక



దీపికను అభినందించి సత్కరిస్తున్న శరత్‌కుమార్‌రాజు

రాజంపేట, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : త్వరలో జరగనున్న జాతీయ స్థాయి అండర్-17 కడ్డీ పోటీలకు రాజంపేట శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ పదో తరగతి విద్యార్థిని దీపిక ఎంపికయ్యారు. ఇటీవల కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఆమె ప్రతిభను సెలెక్టర్లు గుర్తించారు. ఆమెను స్కూల్ ఛైర్మన్ కొండూరు శరత్‌కుమార్‌రాజు అభినందించడంతోపాటు, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం, రాజంపేటకే కాక ఉమ్మడి కడపజిల్లా వాసులకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి పందిరి...

ప్రకృతి ఎన్నో అద్భుతాలను సృష్టిస్తుంది. మొక్కలను అందంగా తీర్చిదిద్ది పందిరి వేసినట్లున్న ఈ చిత్రమే అందుకు నిదర్శనం. రాజంపేట-చిట్వేలి రహదారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న భారీ వృక్షాలు పందిరి వేసినట్లుగా ఉన్నాయి. ఇటువైపు నుంచి అటువైపునకు కొమ్మలు కలిసిపోవడంతో ఈ దారి ఎంతో అద్భుతంగా కనిపిస్తూ వాహనదారులకు నీడను ఇస్తోంది.

-ఫొటోలు, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, కడప



టమోటా ప్రాసెసింగ్‌పై ఐకార్ ఎస్సీ సబ్‌ప్లాన్ ప్రారంభం

పులివెందుల, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో టమోటా ప్రాసెసింగ్ అంశంపై ఐకార్ ఎస్సీ సబ్‌ప్లాన్ ప్రాజెక్టును సోమవారం ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మీదేవి ప్రారంభించారు. షెడ్యూల్డ్ కమ్యూనిటీ వారికి టమోటా ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తులపై మెలకువలను వివరించారు. అలాగే ఉపాధి అవకాశాల గురించి శిక్షణ ఇస్తామన్నారు. ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకురాలిగా ఇంజనీర్ నజ్మా వ్యవహరిస్తారన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంవీ రమణ, అగ్రికల్చర్ అండ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ ఎం.మణి, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.మాధవ తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

దువ్వూరు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): దువ్వూరు మండలం బాలాయపల్లె గ్రామానికి చెందిన ప్రశాంతి (20) అనే యువతి అదృశ్యమైనట్లు ట్రైనీ ఎస్ఐ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నుంచి కనిపించకపోవడంతో యువతి బంధువులు ఫిర్యాదు చేశారని, ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎర్రగుంట్లలో ట్రాఫికర్



నాలుగురోడ్లలో రద్దీగా వాహనాలు



రాంగ్‌రూట్‌లో వస్తున్న ఆర్టీసీ బస్సులు

ఎర్రగుంట్ల, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ఎర్రగుంట్లలో రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీతో ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాల్చింది. దీంతో ప్రజలకు ఎంతో అంతరాయం కలుగుతోంది. అసలే ఇరుకైన రోడ్లు ఆపై అతివేగంగా వెళ్లే భారీ, అతిభారీ వాహనాలు... ముఖ్యంగా ముద్దనూరు, వేంపల్లి రోడ్డులో దుకాణదారులు ఫుట్‌పాత్‌ను ఆక్రమించుకుని పాదచారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

ట్రాఫిక్ కంట్రోలింగ్‌కు చర్యలు...

ట్రాఫిక్ సిగ్నల్స్ మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేస్తామన్నారు. అందుకు సుమారు రూ.10లక్షలు ఖర్చవుతుంది. రోజూ పెట్రోలింగ్ చేస్తున్నాం. మున్సిపాలిటీ వారితో కలిసి ఫుట్‌పాత్ ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటాం. ట్రాఫిక్ నిబంధనలను పాటించే విధంగా చర్యలు తీసుకుంటాం. రాంగ్‌రూట్‌లో వెళ్లేవారిపై, అలాగే అతివేగంగా వెళ్లేవారిపై కూడా చర్యలు తీసుకుంటున్నాం.

- విశ్వనాథరెడ్డి, అర్బన్ సీఐ, ఎర్రగుంట్ల

అంతేకాకుండా ఫుట్‌పాత్‌కు ఆనుకుని బైక్‌లు కూడా నిలపడంతో భారీ వాహనాలు వెళ్లేందుకు మరీ ఇరుగ్గా మారింది. ఈ కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. అలాగే వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో నాలుగు రోడ్ల కూడలిలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నేషనల్ హైవే కావడంతో పాటు సిమెంట్ పరిశ్రమల నుంచి వచ్చే భారీ వాహనాలు నాలుగురోడ్ల కూడలి వద్ద మలుపు తిరిగేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

రాంగ్‌రూట్‌లో ఆర్టీసీ బస్సులు..

నాలుగు రోడ్ల కూడలికి సమీపంలో ఉన్న ఆర్టీసీ బస్టాండు నుంచి ప్రొద్దుటూరు వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు సర్కిల్‌ను తిరిగి వెళ్లాలి. కానీ అలా కాకుండా నేరుగా ప్రొద్దుటూరు వైపు వున్న బ్రిడ్జిపైకి వెళుతుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ముద్దనూరు వైపు నుంచి, ప్రొద్దుటూరు వైపు నుంచి, కడప వైపు నుంచి వచ్చే వాహనాలన్నీ ఆగిపోతున్నాయి. దీంతో ఉదయం రద్దీ సమయంలో, సాయంత్రం 6-8గంటల ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఆర్టీసీ బస్సులను రైట్‌రూట్‌లో మళ్లించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. ట్రాఫిక్ పోలీసులు కూడా రాంగ్‌రూట్‌లో వెళ్లే వాహనాలను పట్టించుకోకపోవడంతో వారి తీరులో మార్పు రావడంలేదు.

కలగానే ట్రాఫిక్ సిగ్నల్స్..

ఎర్రగుంట్ల నాలుగురోడ్ల కూడలి వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు ఇప్పటివరకు కలగానే మిగిలింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు రూ.6లక్షలు పెట్టి సర్కిల్‌ను తూర్పువైపు జరిపి నిర్మించారు. అయితే సర్కిల్‌కు నాలుగువైపులా ఉన్న ఆక్రమణలను సక్రమంగా తొలగించడంలో విఫలమయ్యారు. దీంతో లక్షలు వెచ్చించినా ఎలాంటి ఉపయోగం లేదు. ఆక్రమణలు తొలగించిన రెండూ వైపులా మళ్లీ ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్నారు. నాలుగు రోడ్ల చుట్టూ జరిగిన ప్రమాదాలకు కొందరు బలైపోయారు.

పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించేందుకే బాలోత్సవం

● డిసెంబరు 25లోగా పేర్లునమోదు చేసుకోవాలి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): పిల్లల్లో సృజనాత్మతకత, ప్రతిభను వెలికి తీసేందుకే బాలోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బాలోత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు వి.నాగమునిరెడ్డి, అధ్యక్షుడు బి.గోపాల్ తెలిపారు. సోమవారం నగరంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో డిసెంబరు 29, 30వ తేదీల్లో జరగనున్న కడప బాలోత్సవం-2025 సన్నాహాలకు సంబంధించి వారు విలేకరులతో మాట్లాడారు. ఈ బాలోత్సవంలో చిత్రలేఖనం, నృత్యం, కథలు, వ్యాసరచన, కవితలు, నాటికలు, విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలు వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పాల్గొనదలచిన విద్యార్థులు డిసెంబరు 25లోపు పాఠశాలల ద్వారా గూగుల్ లింక్‌లో నమోదు చేసుకోవాలని, స్పాట్ రిజిస్ట్రేషన్ ఉండదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారుడు వీర సుదర్శన్‌రెడ్డి, సభ్యులు కుమారస్వామి రెడ్డి, రవి, శ్రీనివాసులరెడ్డి, రాజశేఖర్, వెంకటేశ్వర్లు, శివరామ్ పాల్గొన్నారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను చెల్లించాలి



మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంగాచార్యులు

కడప రూరల్, నవంబర్ 24(ఆంధ్రజ్యోతి): పదవీవిరమణ చెందిన పంచాయతీరాజ్ ఉద్యోగులకు రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏలను తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ఇంజనీరింగ్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేఈఈ రంగాచార్యులు డిమాండ్ చేశారు. సోమవారం జడ్పీ ఆవరణలోని డీపీఆర్సీ భవనంలో జిల్లా శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీవిరమణ చెందిన పంచాయతీరాజ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పీఆర్సీ కమీషన్ నియమించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆలపాటి ముకుందరెడ్డి, జోనల్ కో-ఆర్డినేటర్ హబీబ్, అడ్వైజర్ డాక్టర్ వెంకటేశ్, కార్యదర్శి వెంకటరమణయ్య, ఉపాధ్యక్షుడు కేశవులు పాల్గొన్నారు.

యురేనియం మైన్స్‌లో కొత్త లేబర్ కోడ్స్ అమలు చేయాలి



లేబర్‌కోడ్స్ కరపత్రాలను చూపుతున్న గని కార్మికులు

పులివెందుల, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ఎం.తుమ్మలపల్లె వద్దనున్న యురేనియం మైన్స్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్‌కోడ్స్‌ను అమలు చేయాలని నెల్లూరు రీజియన్ గనుల భద్రత అధికారి కిషోర్‌కుమార్ డోకుపర్తి పేర్కొన్నారు. సోమవారం యురేనియం మైన్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా భద్రత, ఆరోగ్యం, సంక్షేమంపై పాటించాల్సిన విధివిధానాలను ఆయన వివరించారు. మహిళలకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. ప్రసూతి సమయంలో 26వారాల వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరికి వార్షిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అంతర్‌రాష్ట్ర వలసకార్మికులకు సంబంధించిన సోషల్ సెక్యూరిటీ బెనిఫిట్స్ వివరించి చర్చించారు. అనంతరం నాలుగు లేబర్‌కోడ్స్‌కు సంబంధించిన కరపత్రాలను గని కార్మికులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ మోహన్‌రెడ్డి, వెల్ఫేర్ ఆఫీసర్ తారక్, ఎస్ఎంఎస్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు మహాసభలను జయప్రదం చేయాలి

ప్రొద్దుటూరు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ఆంధ్రసారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 3, 4, 5వ తేదీలలో అమరావతిలో నిర్వహించే మూడవ ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని కవయిత్రి షేక్ పీర్ల ఆయేషా తెలిపారు. సోమవారం స్థానిక మాంటిసోరి హైస్కూలులో ప్రపంచ తెలుగు మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు భాషా సంస్కృతుల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా ప్రతిష్ఠాత్మకంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ప్రపంచ తెలుగు మహాసభల్లో కవులు, రచయితలు, మేధావులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, భాషాభిమానులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు, కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శ్రీనాథ్‌రెడ్డి, నర్మద్, హైదర్, కుమారి, సాయితులసి, సుజాత, మునీశ్వరి, విజయలక్ష్మి, సంధ్య స్వర్ణ పాల్గొన్నారు.

27న దివ్యాంగులకు పారా స్పోర్ట్స్

కడప స్పోర్ట్స్, నవంబర్ 24(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ (డిశంబర్-3) సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లాలోని దివ్యాంగులను ప్రోత్సహించాలనే ధ్యేయంతో స్పోర్ట్స్ వీసీ అండ్ ఎండీ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (విజయవాడ) ఆదేశాల మేరకు ఈనెల 27వ తేదీ గురువారం కడప డీఎస్ఏ స్టేడియంలో పారా స్పోర్ట్స్ నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో గౌస్‌బాష తెలిపారు. ఇందులో బ్యాడ్మింటన్ క్రీడా విభాగంలో బాల, బాలికలకు సింగిల్స్, డబుల్స్ పోటీలుంటాయన్నారు. అలాగే అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్ల పరుగు, షాట్‌పుట్, డిస్కత్రో, చెస్ పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు, రన్నర్స్‌కు పతకాలు, సర్టిఫికెట్స్ ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో స్కూటరిస్టు మృతి

జమ్మలమడుగు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రొద్దుటూరు రోడ్డులో దానవులపాడు గ్రామం పుల్లమ్మ మోరీ వద్ద సోమవారం రాత్రి ఇన్నోవా కారు, స్కూటరును ఢీకొనడంతో స్కూటరిస్టు ఆవుల బాలయ్య (56) దుర్మరణం చెందాడు. దానవులపాడు నుంచి ద్విచక్ర వాహనంలో చలివెందుల గ్రామానికి బయలుదేరిన బాలయ్య పుల్లమ్మ మోరీ వద్దకు రాగానే ప్రొద్దుటూరు వైపు నుంచి వచ్చిన ఇన్నోవా కారు ఢీకొంది. తీవ్ర గాయాలైన బాలయ్యను జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు ఆస్పత్రి వైద్యులు నిర్ధారించారు. మృతుడికి ముగ్గురు కూతుర్లు, ఒక కుమారుడు కలరు. వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య

కొండాపురం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాత కొండాపురం గ్రామానికి చెందిన సోమలరామమోహన్‌రెడ్డి (41) అనే యువ రైతు అప్పుల బాధ తాళలేక సోమవారం రాత్రి ఏడు గంటల ప్రాంతల మృతి చెందాడు. స్థానికులు, ఆయన బంధువుల కథనం మేరకు రామమోహన్‌రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా 3.5 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగుచేస్తున్నాడు. వ్యవసాయంలో పెట్టిన పెట్టుబడులు కూడా రాక, వరుసగా నష్టాలు రావడంతో అప్పులపాలయ్యాడు. అప్పుల వాళ్ల ఒత్తిడి ఎక్కువ అవడంతో తీవ్ర మనస్తాపనికి గురై ఇంట్లో ఎవరూ లేనిది గమనించి ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈయనకు భార్యతో పాటు ఇతద్దరు కూతుళ్లు ఉన్నారు. ఆయన కుటుంబానికి తగిన ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఎంపీటీసీ లక్ష్మిప్రసన్న, కూటమి నాయకులు చామల విష్ణువర్ధన్‌రెడ్డి, బాబురెడ్డిలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

క్రీడలతో నాయకత్వ లక్షణాలు

● ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మీదేవి





పోటీలను ప్రారంభిస్తున్న ఉపకులపతి డాక్టర్ ఆర్.శారదాజయలక్ష్మీదేవి.. బాస్కెట్ బాల్ జట్లతో అధికారులు, పీడీలు

పులివెందుల, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మీదేవి అన్నారు. సోమవారం పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో ఎన్‌జీ రంగా వ్యవసాయ విద్యాలయం ఆధ్వర్యంలో అంతర కళాశాలల క్రీడలు, ఆటలు, సాంస్కృతిక, సాహిత్య పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మీదేవి, గౌరవ అతిథిగా అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ ఎ.మణి, ప్రత్యేక అతిథిగా కడప జిల్లా స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ షేక్ గౌస్‌బాష హాజరై పావురాలు ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు ముఖ్యమేనని, తద్వారా శారీరక-మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చన్నారు. అనంతరం బాస్కెట్‌బాల్, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. 19 కళాశాలలకు చెందిన జట్లు పాల్గొన్న ఈ పోటీలు ఉత్కంఠగా సాగాయి. కార్యక్రమంలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ జి.రామచంద్రరావు, పులివెందుల కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.మాధవ, తదితరులు పాల్గొన్నారు.

కోర్టుకు బంగారు వ్యాపారులు



తనికంటి శ్రీనివాస్, వెంకటస్వామిని కోర్టులో హాజరుపరుస్తున్న పోలీసులు

ప్రొద్దుటూరు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): బంగారు వ్యాపారులు తనికంటి శ్రీనివాస్, తనికంటి వెంకటస్వామిలను హైదరాబాద్ వ్యాపారి హేమంత్ శర్మ పెట్టిన కేసులో త్రీటౌన్ సీఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఫస్ట్ ఏడీఎం కోర్టు జడ్జి సురేంద్రనాథ్‌రెడ్డి ఎదుట హాజరుపరిచారు. సీఐ తిమ్మారెడ్డి, మరికొందరు పోలీసులు శుక్రవారం రాత్రి తమను కిడ్నాప్ చేసి ఓ ప్రైవేటు గెస్ట్‌హౌస్‌లో అక్రమంగా నిర్బంధించి తీవ్రంగా కొట్టారని, అప్పులు చెల్లించాలని తుపాకీతో బెదిరించారని నిందితులు జడ్జి ముందు వెల్లడించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి కాలు, చేతులకు అయిన గాయాలను చూపెట్టారు. తనికంటి శ్రీనివాస్ ఇంటికి వచ్చి ఆస్తిపత్రాలు, బంగారు దుకాణం తాళాలు సీఐలు తిమ్మారెడ్డి, వేణుగోపాల్, మరో పోలీసు అధికారి వసంత్ వచ్చి బలవంతంగా తీసుకెళ్లే సీసీ ఫుటేజ్ ఫోటోలు సైతం జడ్జి ముందు పెట్టారు. సోదరులిద్దరి స్టేట్‌మెంట్‌ను జడ్జి రికార్డు చేశారు. అనంతరం వెంకటస్వామి గాయాలపై స్థానిక ప్రైవైటు ఆసుపత్రికి వెళ్లి అడ్వకేట్ సమక్షంలో వైద్యపరీక్షలు చేయించాలని జడ్జి ఆదేశించారు. దీంతో వెంకటస్వామిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి నుండి వైద్యుల నివేదిక వచ్చాక ఈకేసును విచారించి కేసు విషయంలో పోలీసులు అనుసరించిన వ్యవహార శైలిపై జడ్జి నిర్ణయం తీసుకోనున్నట్లు కోర్టు వర్గాలు వెల్లడించాయి.

సివిల్ పంచాయితీలకు అడ్డాగా పోలీసుస్టేషన్లు

● బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బొర్రా రామాంజనేయులు



ప్రొద్దుటూరు, నవంబరు 24(ఆంధ్ర జ్యోతి): ప్రొద్దుటూరులో పోలీసుస్టేషన్లు సివిల్ పంచాయితీలకు అడ్డాగా మారాయని, డబ్బుల సెటిల్‌మెంట్ల కోసం ఏకంగా పోలీసులే వ్యాపారులను కిడ్నాప్‌లు చేసి అక్రమంగా నిర్బంధించి చిత్రహింసలు పెట్టడం దారుణమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బొర్రా రామాంజనేయులు విమర్శించారు. సోమవారం స్థానిక బీసీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలాగానే కూటమి ప్రభుత్వంలో కొందరు పోలీసులు వ్యవహరిస్తున్నారన్నారు. తనికంటి శ్రీనివాస్ బంగారు వ్యాపార లావాదేవీల్లో బాకీలు ఉంటే కేసు నమోదు చేసి చట్టబద్ధంగా అతనిపై చర్యలు తీసుకోవాలన్నారు. కానీ ప్రొద్దుటూరులో సీఐ తిమ్మారెడ్డి ఏకంగా వ్యాపారిని కిడ్నాప్ చేసి తుపాకీ గురి పెట్టి బెదిరించి ఇంటికెళ్లి కోట్ల విలువైన ఆస్తిపత్రాలు, బంగారు దుకాణం తాళాలు తీసుకెళ్లడం పోలీసు డ్యూటీ అంటారా? గూండాయిజం అంటారో తెలపాలన్నారు. వ్యాపారుల్లో బీసీపై ఈ తరహాగా పోలీసులు అమానుషంగా వ్యవహరించడంపై బీసీ సంఘాల పక్షాన పోలీసుల చట్టవ్యతిరేక చర్యలపై పోరాడతామన్నారు. సీఐ తిమ్మారెడ్డి, అతనికి సహకరించి కిడ్నాప్‌లో పాల్గొన్న మరో ఎస్ఐ, కానిస్టేబుళ్లపై కూడా చర్యలు తీసుకోవాలని, లేకుంటే పోలీసుల గూండాయిజం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతామని హెచ్చరించారు. సమావేశంలో బీసీ సమాఖ్య కార్యదర్శి దస్తగిరి, కోశాధికారి మడక సంటెన్న పాల్గొన్నారు.

స్థల వివాదంపై పరస్పర దాడులు

అట్లూరు నవంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని అట్లూరు క్రాస్ రోడ్డు సమీపంలో అయ్యప్పగుడి వెనుక భాగంలో ఉన్న ప్రభుత్వ స్థల వివాదంపై ఇరువురు పరస్పర దాడులు చేసుకోవడంతో ఇరువురికి గాయాలై కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ రామక్రిష్ణ తెలిపారు. అయ్యప్ప గుడి వెనుక ఉన్న ప్రభుత్వ స్థలంలో ఆరు సెంట్లను 2023లో తమ్మినేని సుబ్బలక్ష్మి, తమ్మినేని శివప్రసాద్, వాసు హరిక్రిష్ణ పేర్లతో అనుబంధం పత్రాలను అప్పటి తహసీల్దారు ఇచ్చారు. ఈ క్రమంలో నెలరోజులక్రితం ఆ స్థలంలో ఇసుక, రాళ్లు తోలడం జరిగింది. సోమవారం ఎక్సకవేటరుతో వెళ్లి బేస్‌మట్టం నిర్మించేందుకు గాడి తీస్తుండగా ఆలయ నిర్వాహకుడు నరసింహారెడ్డి అడ్డుపడి ఈ స్థలం అయ్యప్పస్వామి గుడి స్థలం అంటూ రెడ్డిపల్లె గ్రామానికి చెందిన అంజనేయులుతో ఘర్షణకు దిగారు. దీంతో నరసింహారెడ్డి తలకు తీవ్రగాయాలయ్యాయి. అంజనేయులుకు వెన్నెముక, చేయి, ఎముకలు విరిగినట్లు స్థానికులు తెలిపారు. తోటి అయ్యప్ప భక్తుడైన నరసింహారెడ్డికి గాయాలు కావడంతో అయ్యప్ప భక్తులంతా రోడ్డుపై బైఠాయించారు. వెంటనే ఎస్ఐ రామక్రిష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టరు రమణ, వీఆర్వో నాని సంఘటనాస్థలానికి చేరుకుని అయ్యప్ప భక్తులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించి రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని తెలిపారు. రిమ్స్‌లో చికత్స పొందుతున్న వారిపూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అక్రమాలపై విచారణ

● ముఖ్యమంత్రి కార్యాలయ ఆదేశాలతో కదిలిన డీఐజీ

● నలుగురు స్టాంప్‌వెండర్ల లైసెన్సులు సస్పెన్షన్.. స్టాకు స్వాధీనం

● దస్తావేజు లేకర్ల అక్రమ వసూళ్లు, ఆగడాలపై ఫిర్యాదుల వెల్లువ

బి.కొత్తకోట, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): బి.కొత్తకోట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై సోమవారం ఉన్నతస్థాయి విచారణ ప్రారంభమైంది. కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్లు బ్రోకర్లుగా వ్యవహరిస్తున్నారని, లంచం ఇస్తేనే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, స్టాంపులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని బాధితులు ముఖ్యమంత్రి కార్యాలయానికి ఇటీవల ఫిర్యాదు చేశారు. దీంతో ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి కమిషనర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్ రిజిస్ట్రేషన్ స్టాంప్ డిపార్ట్‌మెంట్ ఆదేశాల మేరకు కడప డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్ రామలక్ష్మి పట్నాయక్ సోమవారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టారు. బాధిత రైతులు, ఫిర్యాదుదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది పనితీరు, డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ విక్రేతలపై అధికవసూళ్లు, అక్రమాలపై రిజిస్ట్రేషన్‌శాఖ డీఐజీకి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కార్యాలయంలో డాక్యుమెంట్‌రైటర్ల రాజ్యం నడుస్తోందని, తమను ఆశ్రయించిన రైతులకు మాయమాటలు చెప్పి, రిజిస్ట్రేషన్లపై కొర్రీలు పెట్టి, కుంటిసాకులతో పెద్దమొత్తంలో సొమ్ము దోచుకుంటున్నారని, ప్రజల సొమ్మును రిజిస్ట్రార్, సిబ్బంది డాక్యుమెంట్ రైటర్లు పంచుకుంటున్నారని జనం ఏకరువు పెట్టారు. జనం, రైతులు ఏకపక్షంగా ఫిర్యాదులు చేయడంతో డీఐజీ విస్తుపోయారు.

అక్రమాలు వాస్తవమే...

బి.కొత్తకోట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 1శాతం లంచం తీసుకుంటున్నారు, డాక్యుమెంట్ రైటర్ల హవా నడుస్తోంది. రిజిస్ట్రేషన్లు స్లాట్‌బుకింగ్ ద్వారా జరగడం లేదు. రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే డాక్యుమెంట్ రైతులకు ఇవ్వడం లేదని విచారణలో తేలినట్లు కడప డీఐజీ పేర్కొన్నారు. పబ్లిక్‌ను లోనికి రానివ్వకుండా డాక్యుమెంట్ రైటర్లు అన్నీ తామై కార్యాలయ వ్యవహారాన్ని నడుపుతున్నట్లు తేలిందన్నారు. డాక్యుమెంట్‌రైటర్లు బయట చేసే వ్యవహారాలతో తమకు సంబంధం లేదని రిజిస్ట్రార్ చెబుతున్నప్పటికీ సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించి, స్లాట్ బుకింగ్ ఎప్పుడైంది, డాక్యుమెంట్ ఎప్పుడిచ్చారు అనే వివరాలను జిల్లా కమిషనర్‌తో పాటు ఉన్నతాధికారులకు రిపోర్టు పంపుతామని డీఐజీ తెలిపారు.

నలుగురి లైసెన్సులు సస్పెండ్

స్టాంపులను ఇష్టారాజ్యంగా విక్రయించడంతో పాటు, దస్తావేజు లేకర్లుగా ద్విపాత్రాభినయం చేస్తూ రైతులను మోసం చేస్తున్న నలుగురు స్టాంప్‌వెండర్ల లైసెన్సులు సస్పెండ్ చేస్తున్నామని, వారి వద్ద ఉన్న స్టాకును సైతం స్వాధీనం చేసుకోవాలని ఆదేశించినట్టు డీఐజీ పేర్కొన్నారు. కాగా ఆరోపణలపై డీఐజీ అడిగిన ప్రశ్నలకు రిజిస్ట్రార్ సమాధానాలు చెప్పలేక నీళ్లు నమిలారు. తమ భూములకు సంబంధించి తప్పుడు రిజిస్ట్రేషన్లు జరిగాయని వాటిని రద్దు చేయాలని బాధితులు లిఖితపూర్వక ఫిర్యాదులు చేయగా, వాటిపై విచారణ చేయించి తగు చర్యలు తీసుకుంటామని ఆమె హామీనిచ్చారు.

వార్డన్ల వేధింపులు అరికట్టాలి

కడప నాగరాజుపేట,నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ హాస్టల్ వార్డన్స్ ఔట్‌సోర్సింగ్ కార్మికులపై వేధింపులు భరించలేక ఉద్యోగాలు మానుకునేటట్లు ఉన్నారని సంక్షేమ హాస్టల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవాధ్యక్షుడు కేసీ బాదుల్లా సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల వేదికలో విజ్ఞప్తి చేశారు. వార్డన్లు కార్మికులపై ఇతరప్రాంతాలకు బదిలీలు చేస్తామని వేతనాల్లో కోతలు విధిస్తామని బెదిరిస్తున్నారని లెటర్లు రాయించుకుంటున్నారని ఫిర్యాదు చేశారు.

రైతుల శ్రేయస్సు కోసమే రైతన్నా.. మీకోసం..!



చెన్నూరు... చిన్నమాచుపల్లెలో రైతులతో మాట్లాడుతున్న జేడీఏ చంద్రానాయక్, పులివెందుల, కమలాపురం కార్యక్రమంలో ఏడీఏలు ప్రభాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి

చెన్నూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని వారు పంటల లాభాలు ఆర్జించి మంచి ఆదాయాన్ని పొందే దిశగా రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ శాఖ జిల్లా సంయుక్త సంచాలకుడు చంద్రనాయక్ అన్నారు. మండలంలోని చిన్నమాచుపల్లె గ్రామంలో సోమవారం రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వం రైతుల కోసం ఎలాంటి సంక్షేమ పథకాలు అందిస్తుంది, వాటి ప్రయోజనాలు వంటివి వివరించారు. అనంతరం రైతులకు ప్రభుత్వం ద్వారా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో తెలిపే కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్‌మోహన్‌రావు, తహసీల్దారు సరస్వతి, ఏవో శ్రీదేవి, వీఆర్వోలు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్..: వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకుడు (ఏడీఏ) ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నల్లపురెడ్డిపల్లె గ్రామంలో రైతన్నామీకోసం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, మద్దతు ధర కరపత్రాలను అందించారు. ఏవో చెన్నారెడ్డి, పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అమర్‌నాథ్‌యాదవ్, టెక్నికల్ ఏఓ సునీల్‌కుమార్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కడప రూరల్..: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తహసీల్దార్ నారాయణరెడ్డి, ఏవో సురేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కడప మండలంలోని పాతకడప, ఆలంఖాన్ పల్లె గ్రామాలలో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఐ నరేంద్ర, వీఆర్వోలు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కమలాపురం రూరల్..: మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అధిక దిగుబడినిచ్చే పంటలను పండించుకోవాలని ఏడీఏ నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని చదిపిరాళ్ల సచివాలయ పరిధిలో రైతు సేవా కేంద్రంలో ఏవో సరస్వతి అధ్యక్షతన రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ రాఘవరెడ్డి, సెక్రటరీ వరప్రసాద్‌రెడ్డి, అగ్రికల్చర్ టీఏ నాగభూషణ్‌రెడ్డి, ఎంపీడీవో కెజియా, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

సీకేదిన్నె..: ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎంపీడీవో కుళాయిబాబు తెలిపారు. చింతకొమ్మదిన్నె మండలం బుసిరెడ్డిపల్లె గ్రామంలో సోమవారం రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను తెలియజేశారు. పశుసంవర్ధకశాఖ జేడీ శ్రీనివాసరెడ్డి ఇప్పెంట గ్రామంలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

లింగాల..: పంచసూత్రాల ద్వారా రైతులకు ఆర్థిక భరోసా అని పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అమర్‌నాథ్‌యాదవ్ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరెడ్డి,ఏవో రమేష్,ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, పీఆర్ ఏఈ మనోహర్‌రెడ్డి, పశువైద్యాధికారి మంగేష్ వ్యవసాయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

దుప్పట్లు వితరణ

వీరపునాయునిపల్లె, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన వీరపునాయునిపల్లెలోని బీసీ వసతిగృహంలోని 68 మంది విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం వసతిగృహ విద్యార్థుల కోసం పంపిణీ చేస్తున్న దుప్పట్లను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ వసతిగృహ అధికారి రామ్మోహన్,ఆంజనేయులు, సుదర్శన్, విద్యార్థులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి గ్రామోత్సవం

కమలాపురం రూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని సొసైటీ కాలనీలో వెలసిన అయ్యప్పస్వామి వార్షికోత్సవం సందర్భంగా గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సోమవారం ఆలయ గురుస్వామి డాక్టర్ నరసింహశర్మ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి వివిధ రకాల పూజలు, అభిషేకాలు, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం పట్టణంలోని పురవీధుల గుండా కన్నెస్వాములు, దీపాలతో, బాణసంచాల మధ్య మేళతాళాలతో స్వామివారి గ్రామోత్సవం కనులపండువగా నిర్వహించారు. రాత్రి కలశాల ఉద్వాసన అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు.

అభ్యుదయ వేదిక నూతన కార్యవర్గం ఎన్నిక

కడప ఎడ్యుకేషన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): అఖిలభారత అభ్యుదయ వేదిక జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం ఎస్టీయూ భవన్‌లో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.సురేష్‌బాబు తెలిపారు.

ఘనంగా బర్సీ మహోత్సవం

కమలాపురం రూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో వెలసిన దర్గా ఏ గఫారియాలో శ్రీహజరత్ అబ్దుల్ గఫార్‌షా ఖాద్రీ బర్సీ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం దర్గా పీఠాధిపతి, సజ్జాదే నషీన్ ఫైజుల్ గఫార్ షా ఖాద్రీ ఆధ్వర్యంలో అశేష భక్తజన సందోహం నడుమ బర్సీ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాతబస్టాండు సమీపంలోని గంధం ఇంటి నుంచి ప్రత్యేకంగా అలంకరించిన చాందినిలో గంధంను ఊరేగింపుగా యువకులు వివిధ రకాల నృత్యాలు చేశారు. అనంతరం భక్తులు పీఠాధిపతి ఆధ్వర్యంలో మజర్లాపై పూల ఛాదర్ సమర్పించి గంధం ఎక్కించారు. ప్రత్యేక ఫాతెహ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

కడప మారుతీనగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారంగా బీ.సీ.లకు రిజర్వేషన్‌లు కల్పించి తీరాలని ఏ.పీ. బీ.సీ. సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, ప్రధానకార్యదర్శి త్రివిక్రమ్ యాదవ్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఏపీ. బీసీ. సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీ.సీ. సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు పత్తూరు గురుస్వామి, కమిటీ ఛైర్మన్ కళ్యా సుధాకర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీలకు రిజర్వేషన్లు పెంచాలి

కడప మారుతీనగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పెరిగిన జనాభా శాతానికి అనుగుణంగా ఎస్సీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాలలో రిజర్వేషన్లు పెంచాలని ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్యమాదిగ డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాదిగ డప్పు చర్మకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె. నాగభూషణం, ఎంఆర్‌పీఎస్ రాష్ట్రకార్యదర్శి ఆంజనేయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శివారు ప్రాంతాల అభివృద్ధిని విస్మరించిన పాలకులు

కడప సెవెన్ రోడ్స్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పేద,మధ్యతరగతి వర్గం నివసిస్తున్న శివారుప్రాంత, మురికివాడల కాలనీలు దశాబ్దాల తరబడి సిమెంట్ రోడ్లు, కాల్వలు, తాగునీటి వసతికి నోచుకోకపోవడం దారుణమని సీపీఐ నగర కార్యదర్శి ఎన్.వెంకటశివ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం సీపీఐ నగర ఈస్ట్ జోన్ 2 నుంచి 12 వరకు, 25, 26, 27 డివిజన్‌ల, కాలనీలలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిచాలని కడప మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. అనంతరం కమిషనర్ మనోజ్‌రెడ్డికి వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మద్దిలేటి,బ్రహ్మం,మల్లికార్జున, భాగ్యలక్ష్మి, లింగన్న, పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలి

కడప క్రైం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : కడప తాలుకా పీఎస్ పరిధిలో చౌటుపల్లెలోని ముక్తియార్ విద్యాసంస్థల్లో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు కళాజాగృతి బృందం, శక్తిటీం, నార్కోటిక్ సెల్ సంయుక్తంగా పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కవచం శక్తియాప్..: శక్తియాప్ మహిళలు ,బాలికల రక్షణకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడుతుందని శక్తి టీం మహిళా ఎస్ఐ శాంతమ్మ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆలీఅక్బర్ తదితరులు పాల్గొన్నారు.

యాంటీబయోటిక్స్‌పై అవగాహన అవసరం

కడప సెవెన్ రోడ్స్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): యాంటీబయాటిక్‌ను సరైన పద్ధతిలో వాడకంపై అవగాహన పెంచుకోవాలని కడప రిమ్స్ వైద్యకళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగశ్రీలతపేర్కొన్నారు. ప్రపంచ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ అవగాహన వారోత్సవాలను ఈనెల 18 నుంచి 24 వరకు నిర్వహించారు. ఈ వారోత్స వాలను కడప ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.జమున, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సీఎస్ఆర్ ఎంఓలు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ రాజేశ్వరి, వైద్యాధికారుల సహకారంతో మైక్రోబయాలజీ హెచ్‌ఓడీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నాగశ్రీలత ఆధ్వర్యంలో వైద్య విద్యార్థులు నిర్వహించారు. సోమవారం ఈ వారోత్సవాల ముగింపు సందర్భంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కడప ప్రభుత్వ వైద్యకళాశాలలో పోస్టర్ ప్రదర్శన, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల ప్రయోజనం కోసం టీడీపీ కృషి

వేంపల్లె, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): రైతుల ప్రయోజనంకోసం తెలుగుదేశం ప్రభుత్వం కృషిచేస్తోందని టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్ తెలిపారు. అన్నదాత సుఖీభవపథకం అమలుపై రైతులకు ఖాతాల్లో జమ అయిన మొత్తంపై, వాటిని ఉపయోగించుకోవాల్సిన విధానంపై తెలియజెప్పేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. సోమవారం ఈ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వీరభద్ర, పట్టణ ఉపాధ్యక్షుడు వేమకుమార్, నాయకులు డక్కా రమేష్, భాస్కర్, మహబూబ్ షరీఫ్, మహమ్మద్, జబివుల్లా, తక్కెళ్ల షరీఫ్, వేణుగోపాల్‌రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఇడుపులపాయలో: ఇడుపులపాయలో ఇంటింటికి వెళ్లి రైతు ప్రయోజన కార్యక్రమాలపై వివరించారు. జనసేన నాయకులు మాజీ సర్పంచు చలపతి,జయచంద్రుడు అధికారులు పాల్గొన్నారు.

సేవతోనే జీవితానికి సార్థకత

కడప ఎడ్యుకేషన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): సేవతోనే మానవ జీవితానికి సార్థకత చేకూరుతుందని లయన్స్‌క్లబ్ జోన్ ఛైర్మన్ వెంకటసుబ్బయ్య తెలిపారు.కడప నగరం మానస సమావేశ మందిరంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కడప, అన్నమయ్య ఓన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్‌గా నియమితులైన పోతుగుంట రమేష్‌నాయుడును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జోన్ ఛైర్మన్ లయన్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ సేవతోనే జీవితానికి సార్థకత చేకూరుతుదని పేర్కొన్నారు. రమేష్‌నాయుడు మాట్లాడుతూ చెంచులకు ప్రతిఎల ఉచిత స్పర్శ దర్శనం కల్పించాలన్న నిర్ణయం తనకు తృప్తినిచ్చిందన్నారు. పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు చిన్నపరెడ్డి, రామచంద్ర ప్రకాశ్‌రావు సేవా కార్యక్రమాల ప్రాధాన్యాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ జోన్ ఛైర్మన్‌లు,పలువురుక్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణ లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్

కడప క్రైం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టి రికార్డులు లేనివారికి జరిమానాలు విధిస్తున్నారు. అంతేకాకుండా విజిబుల్ పోలీసింగ్‌పై వాహనదారులకు అవగాహన కల్పించారు.

మహిళల స్వయం ఉపాధితో అభివృద్ధి సాధ్యం

వేంపల్లె, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధిస్తారని ఎంపీడీఓ కుళాయమ్మ, ఏపీఎం వెంకటేశ్వర్‌రావు, ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వర్ణలత తెలిపారు. వేంపల్లె మండల పరిషత్ సభాభవనంలో మండల సమాఖ్య వార్షిక సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మండల సమాఖ్య కార్యవర్గం ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ నాగభూషణంరెడ్డి పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలపై ఆర్డీఓతో సమావేశం

చక్రాయపేట, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలో రెవెన్యూ సమస్యలపై ఆర్డీఓ చిన్నయ్య, చక్రాయపేట తహసీల్దార్ విజయకుమారితో మండల టీడీపీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి సమావేశమయ్యారు.కొన్ని సంవత్సరాలుగా భూతగాదాలు, భూసమస్యలు ఉన్నాయని,వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్డీఓ సానుకూలంగా స్పందించి త్వరలో మీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు ఎద్దుల చంద్ర, పెదమావిరెడ్డిగారి మావిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓబులంపల్లె వాటర్‌గండిలో భద్రతా చర్యలు చేపట్టాలి

టీడీపీ నగర అధ్యక్షుడు మన్సూర్ అలీఖాన్ వినతి



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న మన్సూర్ అలీఖాన్

కడప ఎర్రముక్కపల్లె, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఓబులంపల్లె సమీపంలోని వాటర్‌గండిలో తరచూ మునిగిన ఘటనలు జరుగుతున్న నేపథ్యంలో భద్రత చర్యలు చేపట్టాలని టీడీపీ కడప నగర అధ్యక్షుడు మన్సూర్ అలీ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరికు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఇద్దరు యువకులు మునిగిపోయిన సంఘటన ప్రజల్లో ఆందోళనలకు దారితీసిందన్నారు. ఈ నేపథ్యంలో హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు,సేఫ్టీ రోప్‌లు ఏర్పాటుచేయాలని, అవసరమైతే భద్రతా సిబ్బందిని నియమించాలని కోరుతూ కలెక్టర్‌కు కోరారు.

వైభవంగా సీతారాముల గ్రామోత్సవం



కోలాటం వేస్తున్న బాలికలు

చెన్నూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శివాలపల్లెలో నూతనంగా నిర్మించిన రామాలయ విగ్రహ ప్రతిష్ఠకు 41 రోజులు పూర్తయిన సందర్భంగా గ్రామంలో సోమవారం సాయంత్రం సీతారాముల ఉత్సవ మూర్తులను వైభవంగా ఊరేగించారు. ఇందులో ప్రత్యేక మంగళవాయిద్యాలు, కోలాటం, చెక్కభజనలాంటివి ఆకట్టుకున్నాయి. కాగా తెల్లవారుజామునే మూలవిరాట్‌మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, పూజలతో పాటు ఆలయ ఆవరణంలో హోమం నిర్వహించి పూర్ణాహుతిగావించారు. కార్యక్రమంలో ఆ గ్రామ పెద్దలతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

సకాలంలో సమస్యలు పరిష్కారం



ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్ మనోజ్‌రెడ్డి

కడప ఎర్రముక్కపల్లె, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): సకాలంలో ప్రజల సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ మనోజ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎన్.మనోజ్‌రెడ్డి ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి, సంబంధిత శాఖాధికారుల తో సమీక్ష చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్‌చంద్రం, ఎస్ఈ చెన్నకేశవరెడ్డి, డీసీ రాంబాబు,సిటీ ప్లానర్ శైలజ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



భావితరాలకు స్ఫూర్తిదాయకం రేనాటి వీరుడి త్యాగం

కడప మారుతీనగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి త్యాగం భావితరాలకు స్ఫూర్తిదాయకమని వివిధ సంఘాల నాయకులు పాలక ప్రభుత్వాలను కోరారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతిని పురస్కరించుకుని రేనాటి సూర్యచంద్రుల విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జయంతి వేడుక కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించి మాట్లాడారు. విగ్రహ ఏర్పాటుకు అనువుగా అవసరమైన స్థలం, వనరులు, సమకూర్చాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, దేవర శ్రీకృష్ణ, లయన్ కె. చిన్నపరెడ్డి, లెక్కల కొండారెడ్డి, పద్మప్రియ చంద్రారెడ్డి ఎ. రామాంజులరెడ్డి, జానమద్ది విజయ భాస్కర్, సీనియర్ పాత్రికేయులు ఫణిశేఖర్ పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం ఆవిష్కరణ

పులివెందుల, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పులివెందులలోని గరండాల్ బ్రిడ్జి వద్ద ఏర్పాటుచేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి ఆవిష్కరించారు. సోమవారం ఉదయం ఎంపీ అవినాష్‌రెడ్డి క్రేన్ ద్వారా నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కడపలో నివాళులర్పిస్తున్న నాయకులు, పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ అవినాశ్‌రెడ్డి

కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

కమలాపురం రూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): నేటి నుంచి అమల్లోకి వచ్చిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కమలాపురంలో ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ ఏరియా సమావేశం పి.చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు తీవ్ర నష్టం కల్పించేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన కొత్తలేబర్ కోడ్‌లు నేడు అమల్లోకి వచ్చాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఈ లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ కమలాపురం ఏరియా కార్యదర్శి రాణి, కార్యవర్గసభ్యులు అమ్ములు, మంజుల, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వరదను కలిసిన ముక్తియార్



ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తున్న ముక్తియార్

ప్రొద్దుటూరు , నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఏపీ షేక్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఎన్నిక కావడానికి సహకరించిన ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి వీఎస్ ముక్తియార్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆమేరకు సోమవారం కామనూరులోని ఎమ్మెల్యే స్వగృహంకు వెళ్లి వరదరాజులరెడ్డిని శాలువతో ముక్తియార్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి నాయకత్వంలో పనిచేసే వారికి గుర్తింపు లభిస్తుం దనడానికి తానే తార్కాణమని ముక్తియార్ కొనియాడారు. కార్యక్రమంలో నియోజక వర్గ పార్టీ ఇన్‌చార్జ్ ప్రసాద్ ,ముస్లిం మైనారిటీ నాయకులు షేర్ అలీ రాయల్ గౌస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కుమారుడు నంద్యాల కొండారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

నిరుద్యోగ భృతి చెల్లింపులో విఫలం

బద్వేలు, నవంబర్ 24 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు యువతకు నిరుద్యోగ భృతి చెల్లించడంలో విఫలమైందని డీవైఎఫ్ఐజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని, శివకుమార్‌లు తెలిపారు. సోమవారం స్థానిక డీవైఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర దాటినా ఇంతవరకు అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం యువతకు ఇస్తామన్న భృతి అందజేయాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

మైదుకూరు రూరల్,(ఖాజీపేట) నవంబరు 24(ఆంధ్రజ్యోతి) : ఉచిత వైద్య శిబిరం విజ యవంతమైనట్లు డాక్టర్ ఇలియారాణి ముబీన్ అన్నారు. ఖాజీపేట మండలంలోని కూనవారిపల్లెలో పునీతలారెన్స్ వృద్ధాశ్రమంలో సోమవారం ఉచితవైద్య శిబిరం షుగర్,బీపీ,పరీక్షలు చేసి స్రీనింగ్ చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం



రైతులకు వివరిస్తున్న అధికారులు



రైతన్నా.. మీ కోసంలో రైతులకు పిచికారి మందు అందిస్తున్న రితీష్‌రెడ్డి



అట్లూరులో రైతులతో మాట్లాడుతున్న బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్

బద్వేలు రూరల్/బి.కోడూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రతి రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ధ్యేయమని బద్వేలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ రితీష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రైతన్నా..మీకోసం కార్యక్రమంలో భాగంగా బద్వేలు మండల పరిధిలోని తిరువెంగలాపురం గ్రామ పంచాయతీ పాపిరెడ్డిపల్లె గ్రామంతో పాటు బి.కోడూరు మండలం ప్రభలవీడు పంచాయతీలో సోమవారం నిర్వ హించిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడి వారి పరిస్థితు లు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనం తరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయరంగం లో సమూల మార్పులు దిశగా కూటమి ప్రభు త్వం ధృడంగా చర్యలు చేపడుతుందన్నారు. రైతుపై భారం తగ్గించి సాగును లాభసాటిగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం పలు చర్యలకు శ్రీకా రం చుడుతోందన్నారు. అగ్రిటెక్, ఫుడ్‌ప్రాసెసింగ్ తదితర పంచ సూత్రాల ద్వారా రైతుల సంక్షేమాన్ని బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీఆర్‌డీసీ స్టేట్ డైరెక్టరు సాదనకారి రంతు, బద్వేలు మండల పార్టీ అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్‌రెడ్డి, ఎల్ఎస్‌పీ ఛైర్మన్ రమణారెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ సుప్రజా, వైస్‌ఛైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, పెద్దచెరువు నీటి సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, కాశినాయన మండల సొసైటీ అధ్యక్షుడు బంగారు గుర్విరెడ్డి, పోరుమామిళ్ల మండల సొసైటీ అధ్యక్షుడు కల్లూరి క్రిష్టారెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టరు సుబ్బారావు, బి.కోడూరు మండల స్పెషలాఫీసరు భక్తవత్సల రెడ్డి, మండల పార్టీల అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు అమర్‌నాధరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రామసు బ్బారెడ్డి, శేషారెడ్డి, సిద్దారెడ్డి, దుగ్గిరెడ్డి, సుబ్బరా మయ్య, అధికారులు పాల్గొన్నారు.

డిమాండ్ ఉన్న పంటలు వేసుకోవాలి

మైదుకూరు రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి) :మారుతున్న కాలం కొద్ది రైతులు డిమాండ్ ఉన్న పంటలను మాత్రమే వేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రనాయక్ రైతులకు తెలిపారు. మండలంలోని అన్నలూరు గ్రామంలో సోమవారం రైతన్నా.. మీకోసం కార్యక్రమం మండల వ్యవసాయశాఖ అధికారి బాల గంగాధర్‌రెడ్డి ఆద్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి చంద్రనాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి రైతులతో మాట్లాడుతూ రైతులు నీటి భద్రత, డిమాండ్ మద్దతు ధర ముందుగా గమనిస్తు పంటలను వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

రైతులు సేంద్రియ వ్యవసాయం చేయాలి

అట్లూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతులు రసాయన ఎరువులు వాడకం మాని సేంద్రియ వ్యవసాయం చేయాలని బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్ రైతులకు సూచించారు. సోమవారం రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రైతులతో అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 24 నుండి 29 వరకు నిర్వహించే రైతన్నా మీ కోసం కార్యక్రమంలో రైతుల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన పంట సూత్రాలను రైతులకు వివరించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వెంగమునిరెడ్డి, డిప్యూటీ తహసీల్దారు శిరీషా, ఆర్ఐ రమణ, వీఆర్వో నాని, మార్కెట్‌యార్డు డైరెక్టరు కుప్పయ్య, టీడీపీ నాయకులు ఈశ్వర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

చాపాడు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పథకాలను రైతులందరు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఏపీఎస్ఐడీసీ డైరెక్టర్ అన్నవరం సుధాకర్‌రెడ్డి, ఏవో దేవీ పద్మలత కోరారు. రైతన్నా.. మీకోసం కార్యక్రమం సోమవారం సీతారామపురంలో జరిగిన కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, టీడీపీ నాయకులు సుదర్శన్, నారపురెడ్డి, కోటయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుప్రజ, హేమలత, ప్రకృతి వ్యవసాయాధికారి మహేష్‌లు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో: రైతన్నా.. మీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోరుమామిళ్ల వ్యవసాయ సహాయ సంచాలకుడు మురళీధర్‌రెడి, వ్యవసాయాధికారి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం పోరుమామిళ్ల మండలంలో పది రైతు సేవా కేంద్రాల్లో దాదాపు 1500 మందికి రైతులకు సంబంధించి యాప్‌ను వారి సెల్‌ఫోన్లలో అప్‌లోడ్ చేయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వమందిస్తు న్న పథకాలను రైతులు వినియోగించు కోవాల న్నారు.

దువ్వూరులో: దువ్వూరు మండలం గుడిపాడులో సోమవారం అధికారులు రైతన్నా.. మీకోసం కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాన్ని లాభసాటి చేసే పంచసూత్రాల గురించి అవగాహన కల్పించారు. ఆధునిక పద్ధతులు, నీటి పొదుపు, మార్కెట్‌లో డిమాండ్ ఉండే పంటలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఏవో అమర్‌నాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

కాశినాయనలో: వ్యవసాయ పురోభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం కోడిగుడ్లపాడు గ్రామంలో రైతన్నా.. మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతుల ఇంటివద్దకు వెళ్లి ప్రభుత్వం వ్యవసాయానికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సందేశంతో కూడిన కరపత్రాలను అందజేశారు.

బ్రహ్మంగారిమఠంలో : రాష్ట్రంలోని రైతన్నల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని బి.మఠం ఎంపీడీవో రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం రైతుల సంక్షేమం కోసం రైతన్నా.. మీకోసం అనే కార్యక్రమంలో భాగంగా సోమిరెడ్డిపల్లె లో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయరంగంలో పెనుమార్పుల ద్వారా సాగును లాభసాటిగా చేసేందుకు పలు కార్యక్రమాలను చేపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగయ్య పశుసంవర్ధకశాఖ ఏడీ వెంకటసుబ్బయ్య, వ్యవసాయాధికారి ప్రవీణ్, మత్స్యశాఖాధికారి బాలరాజు, పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాదుస్తులు వితరణ

చాపాడు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నరహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 32 మంది విద్యార్థులకు ఉచితంగా క్రీడాదుస్తులు సోమవారం పంపిణీ చేసినట్లు హెడ్మాస్టర్ నరసింహశాస్త్రి పేర్కొన్నారు. క్రీడల్లో మెరిట్‌సాధించినవారికి ఈ దుస్తులు ఇచ్చామన్నారు. ఆ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు పుష్పలత, నాగమణి, శిరీష, శ్రీరాములు, రాజశేఖర్‌లు రూ.15 వేలు దుస్తుల కోసం వితరణ చేసినట్లు హెచ్‌ఎం చెప్పారు.

కూరగాయల మార్కెట్లో ధరల పట్టిక తప్పనిసరి



దుకాణదారులకు సూచనలు ఇస్తున్న మున్సిపల్ కమిషనర్

బద్వేలు, నవంబర్ 24 (ఆంధ్రజ్యోతి):కూరగాయల మార్కెట్లో ధరల పట్టిక తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడి సూచించారు. పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో గల కూరగాయల మార్కెట్‌ను సోమవారం మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ మేరకు ఆయన షాపుల వారికి పలు సూచనలు ఇస్తూ మార్కెట్‌నందు ప్రతి దుకాణదారుడు ఖచ్చితంగా ధరల పట్టిక ఏర్పాటు చేయాలని,అందరూ మార్కెట్‌యార్డు వద్ద ఉన్న రైతు బజారుకు వెళ్లాలని సూచించారు. మైదుకూరు రోడ్డులోని సంత మార్కెట్‌లో గల వ్యాపారులను బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

బద్వేలు పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికై శానిటేషన్ సెక్రటరీలు సిద్ధంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి కోరారు. సోమవారం పలువురు శానిటేషన్ సిబ్బందితో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆయన పలు సూచనలుఇస్తూ డోర్ టు డోర్ కలెక్షన్‌తో పాటు ఎక్కడా శానిటేషన్ సమస్యలేకుండా చూడాలన్నారు. వార్డులలో తిరుగుతూ సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని , అలాగే ప్రతిషాపునకు ట్రేడ్ లైసెన్స్ తప్పక ఉండేలా షాపుల యాజమాన్యానికి సూచించాలన్నారు. సిబ్బంది విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

మహిళల భద్రతపై అవగాహన

పోరుమామిళ్ల, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) :మహిళల భద్రతపై ఎస్ఐ కొండారెడ్డి, సచివాలయ మహిళా పోలీసు సిబ్బంది అవగాహన కల్పించారు. సోమవారం పోరుమామిళ్లలోని వెంగమాంబ ఇంగ్లీషు మీడియం హైస్కూలులో మహిళల భద్రతపై సమాజంలో జరుగుతునన సంఘటనలపై ఎస్ఐ కొండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులకు ఎటువంటి సమస్య వచ్చినా 112, 181, 1098 నెంబర్లకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఎక్కడైనా మహిళలకు ఇబ్బందులు కలిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

చెప్పులు కుట్టే కార్మికులకు వసతి కల్పించాలి

ప్రొద్దుటూరు టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఇబ్బంది పడుతున్న చెప్పులు కుట్టే కార్మికులకు ప్రభుత్వం తగిన వసతి కల్పించాలని మహాజన రాష్ట్ర సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు యామవరం చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం చెప్పులు కుట్టే కార్మికులకు వసతి కల్పించాలని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెప్పులు కుట్టే కార్మికులు రోడ్లపైన, మురికి కాలువల వద్ద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద, చెట్ల కింద చెప్పులు కుట్టుకుని జీవనోపాధి పొందుతున్నార్కన్నారు. వారికి సరైన వసతి లేక ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం స్పందించి రూములు ఏర్పాటు చేయడం లేదా రేకుల షెడ్లు నిర్మించాలని కోరారు.

ఉచిత న్యాయ సహాయం సద్వినియోగం చేసుకోవాలి



సబ్‌జైలులో రికార్డులు తనిఖీ చేస్తున్న సీనియర్ సివిల్‌జడ్జి బాబాఫకృద్దీన్

జమ్మలమడుగు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఉచిత న్యాయ సహాయంను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్‌జడ్జి, జిల్లా న్యాయసేవాధికారసంస్థ ఎస్.బాబాఫకృద్దీన్ సూచించారు. సోమవారం జమ్మలమడుగు సబ్‌జైలును ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ముందుగా రికార్డులు పరిశీలించి జైలులో రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. ఏదైనా సమస్యలుంటే తెలియజేయాలని కోరారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, తదితర వాటికి సంబంధించి సూచనలు ఇచ్చారు. సబ్‌జైలులో లీగల్ ఎయిడ్ క్లీనిక్‌లను జడ్జి పరిశీలించారు. పరిసరాలను, టాయిలెట్లు, వంటగదిని, వసతి గదులను పరిశీలించి సూచనలు ఇచ్చారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నంబరు 15100పై ప్రచారం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ సబ్‌జైలులను జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కమలాపురం, ప్రాంతాల్లో పరిశీలించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సబ్‌జైలు సూపరింటెండెంట్‌లు, ప్యానల్ న్యాయవాదులు, లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు/ టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతిని సోమవారం రేనాటి సూర్యచంద్రుల సేవా సంఘం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం కొర్రపాడు రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రేనాటి సూర్యచంద్రుల సేవా సంఘం అధ్యక్షుడు డాక్టర్ స్వరూప్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఎదురించి పోరాడి తెలుగుజాతి పౌరుషాన్ని చాటిన గొప్ప నాయకుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కొనియాడారు. స్పందన రాంప్రసాద్‌రెడ్డి, టీటీడీ మాజీ సభ్యుడు మారుతీప్రసాద్, కోటా ఓబుళరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, లక్ష్మిరెడ్డి, పద్మవీరన్న, వెంకటరామిరెడ్డి, మునిరెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

పోరుమామిళ్ల, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పేకాటాడుతున్న ఐదుమంది వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి రూ.2150 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. సోమవారం తమకందిన సమాచారం మేరకు ఆర్‌అండ్‌బీ బంగ్లా వద్ద కంప చెట్లలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేశామన్నారు.

డ్వాక్రా మహిళలను లక్షాధికారి చేయడమే లక్ష్యం

● ఏపీజీబీ రీజనల్ మేనేజరు సుశాంత్‌కుమార్ స్వారో



వెలుగు సిబ్బందితో మాట్లాడుతున్న రీజనల్ మేనేజరు సుశాంత్‌కుమార్‌స్వారో

బ్రహ్మంగారిమఠం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : డ్వాక్రా మహిళలను లక్షాధికారులుగా చేయడమే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు లక్ష్యమని రాజంపేట డివిజను రీజనల్ మేనేజరు సుశాంత్‌కుమార్ స్వారో అన్నారు. సోమవారం బ్రహ్మంగారిమఠం బ్యాంకును ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం స్థానిక వెలుగు కార్యాలయంలో సిబ్బంది గ్రామ సంఘం అసిస్టెంట్లతో సమావేశమయ్యారు. అనంతరం పాత్రికేయులతో ఆర్ఎం మాట్లాడుతూ రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ద్వారా రుణాలను పుష్కలంగా అందించి ప్రతి మహిళ లక్షాధికారిగా చేయడమే లక్ష్యమన్నారు. డ్వాక్రా మహిళలు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు ప్రతినెలా కంతులవారీగా చెల్లించాలని ఆర్ఎం అన్నారు. కార్యక్రమంలో బి.మఠం మేనేజరు నాగార్జున, వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సీతారామిరెడ్డి నారాయణ, బాలయ్య, వీఓఏలు శాంతమ్మ, సువర్ణ, అనూషా, లక్ష్మిదేవి, వెంకటలక్ష్మితో పాటు డ్వాక్రాసంఘం మహిళలు పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలని గ్రామ సేవకుల నిరసన



ఆర్డీవో కార్యాలయం ఎదురుగా నిరసన తెలుపుతున్న గ్రామ సేవకులు

జమ్మలమడుగు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పదోన్నతులు కల్పించాలంటూ జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయం ఎదురుగా సోమవారం రెవెన్యూ గ్రామ సేవకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిర్వహించినట్లు సంఘం నేతలు తెలిపారు. రెవెన్యూ గ్రామ సేవకులకు పేస్కేలు, వీఆర్ఏ నుంచి వీఆర్వో వరకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో సాయిశ్రీకి రాష్ట్ర కార్యదర్శి గురుమోహన్, డివిజన్ అధ్యక్షుడు ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం తదితర మండలాలకు చెందిన వీఆర్ఏలు బాలరంగడు, శాంతయ్య, సుబ్బరాయుడు, డానియేల్ పాల్గొన్నారు.

మితిమీరిన యాంటిబయాటిక్స్ వాడకం హానికరం



ర్యాలీ చేపట్టిన డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ గీత, వైద్యాధికారులు

ప్రొద్దుటూరు రూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మితిమీరిన యాంటిబయాటిక్స్ మందులు వాడటం వలన ఆరోగ్యానికి హానికలిగించడంతోపాటు మరణాల రేటును కూడా పెంచుతుందని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ గీత పేర్కొన్నారు. సోమవారం కామనూరు పీహెచ్‌సీ పరిధిలోని ఆచార్యుల కాలనీలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెంట్స్ వారోత్సవాల సందర్భంగా ర్యాలీ, అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాంటిబయాటిక్స్ వైద్యుల సూచనలు లేకుండా తీసుకోరాదన్నారు. ఈ కోర్సు నిర్ణీత కాలవ్యవధిలో వాడాలని, మధ్యలో ఆపకూడదని, మితిమీరి కూడా వాడరాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు బీపీ వరప్రసాద్, చంద్రకళ, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యుడి అనుమతి లేనిదే మందులు వాడవద్దు



పాఠశాలలో విద్యార్థులకు సూచనలు ఇస్తున్న డాక్టర్ వినయకుమార్

బద్వేలు రూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): వైద్యుల అనుమతి లేకుండా చిన్న చిన్న జబ్బులకు యాంటిబయాటిక్ మందులు వాడడం ప్రమాదకరమని తొట్టిగారిపల్లె వైద్యాధికారి వినయకుమార్ అన్నారు. సోమవారం తిమ్మరాజుపల్లె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ ఏఎంఆర్ అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టరు మాట్లాడుతూ ఏ వ్యాధికి అయినా స్వంతంగా మందులు వాడకూడదని, వ్యాధిని బట్టి వైద్యుడు సూచించే మందులనే వాడాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంటు జనార్ధనరావు, ఏఎన్ఎం నారాయణమ్మ, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, ఆశాలు పాల్గొన్నారు.

కోనవారిపల్లెలో ఐదుగురు జూదరుల అరెస్టు

కొండాపురం,నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోనవారిపల్లె గ్రామంలో పోలీసులు సోమవారం ఐదుగురు జూదరులను అరెస్టు చేశారు. గ్రామంలో కంపచెట్లలో జూదమాడుతుండగా ఐదుగురిని అరెస్టు చేసినట్లు తాళ్లప్రొద్దుటూరు ఎస్సై శివనాగిరెడ్డి తెలిపారు. వారి నుంచి రూ.31,260 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని కోర్టుకు హాజరుపరచనున్నట్లు ఆయన తెలిపారు.